జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 139 విశాఖపట్నం శనివారం 13 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

## కెకెఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, స్నేహ గ్రూప్ మరియు బంధుమిత్రులతో ఆత్మీయ సమ్మేళనం..




చింతలపూడి (ప్రజాపాలన ప్రతినిధి): ఎన్నో ఏళ్లుగా కలిసి మెలసి ఉన్న వారు కాలం గడుస్తున్న కొద్దీ తమ తమ వృత్తులు, పనుల రీత్యా దూరంగా ఉంటున్నా ఒకేసారి ఒక్కచోట చేరి ఆత్మీయంగా పలకరించుకునే కార్యక్రమమే ఆత్మీయ సమ్మేళనం, ఈ కార్యక్రమం మిగతా వారికి మామూలుగానే కనిపించినా ఆ కార్యక్రమానికి హాజరయ్యే వారికి తెలుస్తుంది దాని ప్రాముఖ్యత ఏంటో... అటువంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గుంటూరు జిల్లా పొన్నూరు మండలం చింతలపూడి లోని ఆర్ కె గార్డెన్స్ లో బంధుమిత్రులతోపాటు కె కె ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు స్నేహ సంస్థలు సంయుక్తంగా నేడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారిలో ఒకరుగా ఉంటూనే గత 24 సంవత్సరాలనుండి సామాజిక సేవ చేయడమే కాకుండా, విద్య, వైద్యం, నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలతో మమేకం అవుతున్న స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యరావు హాజరు కానున్నారు. ఆత్మీయులందరు ఒకే చోట చేరే ఈ కార్యక్రమానికి ఈసారి కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నో ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్న శివ భాగ్యారావు హాజరవడం ఒక విశేషం అయితే ఆయన ఈ మధ్యే ఆల్ తెలుగు ప్రజా పార్టీ అనే నూతన రాజకీయ పార్టీ స్థాపించి ఆ పార్టీని ఎన్నికలకు సమాయాత్తం చేస్తుండడం. అయితే ఈ కార్యక్రమంలో శివ భాగ్యారావుకు అత్యంత సన్నిహితులు హాజరయ్యే అవకాశం ఉండడంతో ఆయన ఈ ఎన్నికల్లో ఎక్కడ నుండి పోటీ చేస్తారో అని వారి మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. 20 24 ఎన్నికలలో ఏ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారో అని ఆల్ తెలుగు ప్రజా పార్టీ కార్యకర్తలతో పాటు పలు ప్రజాసంఘాలు, సామాజిక సేవా సంఘాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో విచారణ




ఢిల్లీ: రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించి కృష్ణా ట్రిబ్యునల్ పై సుప్రీంకోర్టు లో శుక్రవారం విచారణ జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై కృష్ణ ట్రిబ్యునల్ విచారణను కొనసాగించాలని కేంద్రం జారీ చేసిన గెజిట్‌పై సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించిన విషయం తెలిసిందే. గత ఏడాది అక్టోబరు 6వ తేదీన కేంద్రం నూతన విధివిధానాలతో కూడిన గెజిట్ ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వం తప్పుపట్టింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతివాదులుగా ఉన్న కేంద్రం, తెలంగాణ రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. సుప్రీంకోర్టు నోటీసులకు కేంద్ర జలశక్తి శాఖ స్పందించింది. ఏపీ ప్రభుత్వం పిటిషన్‌కు జలశక్తి శాఖ కౌంటర్ దాఖలు చేసింది. తదుపరి విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం రెండు వారాలు పాటు వాయిదా వేసింది. కేంద్రం దాఖలు చేసిన కౌంటర్ వాద, ప్రతివాదులకు ఇంకా అందక పోవడంతో ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.

## 16న మోడీ పాలసముద్రం రాక




శ్రీ సత్య సాయి జనవరి 12 : భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదీన పెనుకొండ నియోజకవర్గం పాలసముద్రంకు విచ్చేయనున్నారు. పాలసముద్రం వద్ద జాతీయ రహదారికి ఆనుకుని, నాసిన్ అకాడమీ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసింది. ఇందులో జాతీయ స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇస్తారు. శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవం ఈనెల 16న నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోడీ పాలసముద్రం పర్యటన ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ముందస్తుగా జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి లు శుక్రవారం నాసిన్ అకాడమీని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## జగన్ ఈక్వేషన్లు మారుతున్నాయా?




అమరావతి: రెండు నెలల్లో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు అధికార వైపీపీ సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 50 అసెంబ్లీ, 9 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించారు. ప్రస్తుతం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో నాలుగో జాబితాపైనా కసరత్తు జరుగుతోంది. సామాజిక సమీకరణాలను పాటిస్తూ.. సర్వేల ఆధారంగా విజయావకాశాలున్న అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు పార్టీ పెద్దలు. మార్పులు – చేర్పుల్లో స్వల్ప అసంతృప్తులు ఉన్నా.. వారికి నచ్చజెప్పే బాధ్యతలను కూడా కోఆర్డినేటర్లకు అప్పగించారు సీఎం. మెజార్టీ నేతలు అధిష్టానం సూచనలకు అనుగుణంగా పోటీ చేస్తామంటున్నారు. అభ్యర్థుల ఎంపికలో కుల, స్థానిక సమీకరణాలపై దృష్టిపెట్టారు సీఎం జగన్. ప్రకటించిన 9 ఎంపీ సీట్లలో ఆరు బీసీలకు ఇవ్వడం ద్వారా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. రాయలసీమలో ప్రకటించిన కర్నూలు, అనంతపురం, హిందూపురంలో బీసీలకు చోటిచ్చారు. ఇక కొస్తాలోనూ ఏలూరు, శ్రీకాకుళం సీటు ఇవ్వడం ద్వారా బీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అన్నింటికి మించి చాలాకాలంగా నాన్‌లోకల్ ముద్ర ఉన్న విశాఖపట్నం ఎంపీ సీటును ఉత్తరాంధ్ర సీనియర్ నేత బొత్స సతీమణి ఝాన్సీకి కేటాయించారు. లోకల్ తో పాటు.. బీసీ కోణంలో ఆమెకు అవకాశం ఇచ్చారు. కుటుంబం కాకుండా మెరిట్ ప్రకారమే సీటు కేటాయించామంటోంది వైసీపీ. జనబల, ప్రజాభిప్రాయం, సామాజిక న్యాయం అంశాలను పరిగణలోకి తీసుకుని పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తోంది. గతంలో అగ్రవర్ణాలు ప్రాతినిధ్యం వహించిన ఎమ్మిగనూరు వంటి సీట్లు కూడా బీసీలకు ఇవ్వడం ద్వారా వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు ఆయా వర్గాలను ఆకట్టుకుంటాయా? క్యాస్ట్ ఈక్వేషన్ విజయతీరాలకు చేరుస్తుందా? వేచిచూడాలి.



## లత హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



చీరాల, జనవరి 12, ప్రజాపాలన : లత హాస్పిటల్ వైద్యుల సామాజిక సేవా దృక్పథం ప్రశంసనీయమని, పలువురు వక్తలు ఉచిత వైద్య సేవలు అందించిన, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, లత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రాజ్ కుమార్, జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, జ్వరాల వైద్యనిపుణులు డాక్టర్ బి.తులసీరామ్ లను అభినందించారు. చీరాల సిపాయిపేట పరిధిలోని లత హాస్పిటల్ ఆధ్వర్యంలో, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రాజ్ కుమార్ స్వీయపర్యవేక్షణలో, చీరాల మండలం, జాండ్రపేట హైస్కూల్లో నిర్వహించిన, ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో హాజరైన రోగులు, వారి సహాయకులకు, ఎటువంటి ఇబ్బంది కలగ కుండా, తగిన ఏర్పాట్లు చేశారు. ఎం.డి.పీడియాట్రిక్స్ చేసిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, లతా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రాజ్ కుమార్ స్వయంగా, తమ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో, వైద్య సేవలు అందిస్తున్నారని తెలిసి, పెద్ద సంఖ్య లో జాండ్రపేట, వేటపాలెం పరిసర ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు. ఊహించిన దానికన్నా పెద్ద సంఖ్యలో రోగులు హాజరైనా, సమయం మించిపోతున్నా, ఏమాత్రం విసుగు చెందకుండా, ఎంతో ఓపిగ్గా, సహనంగా, లత హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించ డంతో, ప్రజలు ఎంతో ఆనందంగా, మనస్ఫూర్తి గా హాస్పిటల్ వారికి తమ కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, ఉచిత వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. తొలుత అంటు వ్యాధులు, ఇతర వ్యాధులు ప్రబలకుండా, తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై, ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో లత హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ సామాజిక సేవలు ప్రశంసనీయం

చీరాల, జనవరి 12, ప్రజాపాలన : చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్



వాకర్స్ అసోసియేషన్ సామాజిక సేవలు ప్రశంసనీయమని, పలువురు వక్తలు, అసోసియేషన్ సభ్యుల సేవా దృక్పథాన్ని అభినందించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అసోసియేషన్ సభ్యులు ఎన్. వి.సుబ్బారావు పుట్టిన రోజు సందర్భంగా, వారి ఆర్థిక సహాకారంతో, వృద్ధులకు అన్నదానం చేసేందుకు, పాపరాజుతోట, రామస్తంభం నిత్యా న్నదాన నిర్వాహకులకు, బస్తా బియ్యం అందజేశారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా, విగ్రహానికి పూలమాలవేసి నివా ళు లర్పించారు. అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలు దాసు రామకృష్ణ, సెక్రెటరీ చారుగుళ్ళ గురు ప్రసాద్, అమరా వీరాంజనేయులు, చింతా రమేష్, కె.వి.సుబ్బారావు, గుర్రం బదరీ, నారాయణ మూర్తి, దండా నారాయణరావు, నేరెళ్ళ రాముడు, శీరాం రమేష్, తిరుపతిరావు, పూర్ణచంద్రరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి కూడా, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

## నియోజక వర్గ పోటీలకు నాగలకుంట్ల సచివాలయం




ప్రజాపాలన ప్రతినిధి పోరుమామిళ్ల మండలం: మండల స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలలో నాగలకుంట్ల సచివాలయం 62 పరుగులతో గానుగపెంట సచివాలయం పై విజయం సాధించి నియోజక వర్గ పోటీలకు అర్హత సాధించారు. మొదట బ్యాటింగ్ చేసిన నాగలకుంట్ల 8 ఓవర్లలో 111 చేశారు. బ్యాట్స్మెన్ హుస్సేన్ 81 పరుగులతో అజేయంగా నిలిచాడు. తరవాత బ్యాటింగ్ కు దిగిన గానుగ పెంట 8 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 49 పరుగులు చేసింది. గెలిచిన నాగల కుంట్ల ఆటగాళ్ళను మండల ప్రత్యేక అధికారి డాక్టర్ చంద్ర శేఖర్, ఎంపిడిఓ వర ప్రసాద్ రావు, ఎంఈఓ రత్న స్వామి, పీఈటీలు భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, సంచర్ల పంచాయతీ సర్పంచ్ దస్తగిరి, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ రెడ్డి తదితరులు అభినందించారు.

## గుడివాడలో ఈనెల 18న చంద్రబాబు రా కదిలిరా బహిరంగ సభ - మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, మండలి బుద్ధప్రసాద్‌లు



గుడివాడ : ఈ నెల 18వ తేదిన కృష్ణ జిల్లాలోని గుడివాడ నియోజవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రా కదిలిరా కార్యక్రమంలో భాగంగా జరిగే బహిరంగ సభకు మాజీ మంత్రుల కొల్లు రవీంద్ర, మండలి బుద్ధ ప్రసాద్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించి సభా ఏర్పాట్లను ప్రారంచారు. శుక్రవారం స్థానిక మల్లాయిపాలేం సమీపంలోని అలంకృత పంక్షన్ హాల్ సమీపంలో ఈ నెల 18వ తేది ఏర్పాటు చేయునున్న టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభ ప్రాంగణానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, కేశినేని చిన్నిలతో పాట జిల్లాలోని టిడిపి ఇన్చార్జ్‌లు, జనసేన నేతలుతో కలసి 25 ఏకరాలలో ఏర్పాటు చేసే సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరాచకాలపై నిరంతరం పోరాడుతూ, కష్టాలు




పడుతున చంద్రబాబుకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలన్నారు. సువిశాలమైన 25ఎకరాల ప్రాంగణంలో అన్నా ఎన్టీఆర్ రోజులు గుర్తుకు వచ్చేలా లక్ష మందితో గుడివాడ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18వ తేదీతో బూతుల ఎమ్మెల్యే రాజకీయానికి పుల్ స్టాప్ పడుతుందని, 20వేల మెజార్టీతో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి గుడివాడలో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు బోడె ప్రసాద్, శాసనమండలి మాజీ సభ్యులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కాకరాల సుభాస్‌చంద్రబోసు(సురేష్), టిడిపి ఇన్చార్జ్‌లు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్, ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి బచ్చుల బోస్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, సన్యాసిరావు, గోపు సత్యనారాయణ, నిమ్మగడ్డ సత్యసాయి, స్వర్ణలత, నెరసు కాశి, అదినారాయణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ స్టేడియం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలు ప్రారంభం



గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను పురిష్కరించుకుని క్రీడా పోటిలు, ముగ్గుల పోటిలను తాహశీల్థార్ అంజేయులు, మాజీ పాలకవర్గ సభ్యులు పాలేటి చంటి, పర్వతనేని ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహశీల్థార్ అంజేయులు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనతరం క్రీడాలలో విజయం సాధించిన క్రీడాకారులకు, ముగ్గులు పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్ఎఫ్ ఫోకస్‌తో రీసెర్చ్ ఫీవర్ రేకెత్తిస్తున్న సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ



చీరాల, జనవరి 12, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పరిశోధనా ఉత్సవాన్ని, డా. పి.వి.మిజోరాం విశ్వవిద్యాలయంలోని ఈసిఈ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ నాగాంజనేయులు "ఎన్ఐఆర్ఎఫ్ వైపు పరిశోధన మొగ్గు" అనే అంశంపై జ్ఞానోదయ మైన ఉపన్యాసం చేశారు. అత్యంత ఆకర్షణీయంగా జరిగిన ఈ సెషన్‌లో, అన్ని డిపార్ట్మెంట్ ల నుండి పిహెచ్‌డిలు పాల్గొన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆ ర్ఎఫ్), రీసెర్చ్ ఎక్సలెన్స్‌ను నడిపించడంలో, దాని కీలక పాత్రపై ఒక శక్తివంతమైన చర్చను రేకె త్తిస్తూ, డిపార్ట్‌మెంట్ లలోని పండితులు, అధ్యాపకులు. డా.నాగాంజనేయులు, పరిశోధన, అకడమిక్ లీడర్‌షిప్‌లో విస్తృతమైన అనుభవం ఉన్న ప్రఖ్యాత పండితుడు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సిస్టమ్‌లోని చిక్కులను, ప్రత్యేకంగా దాని పరిశోధనా పారామితులపై దృష్టి సారించారు. డా. నాగాంజనేయులు పరిశోధ న, ప్రాజెక్ట్‌లకు అందుబాటులో ఉన్న నిధుల అవకాశాలను కూడా అన్వేషించారు. అధ్యాపకులు తమ విభాగాల్లో, శక్తివంతమైన పరిశోధనా సంస్కృతిని, పెంపొందించే వ్యూహాలను అన్వేషించారు. సెయింట్ ఆన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.వేణు గోపాల్ రావు, డాక్టర్ నాగాంజనేయులు యొక్క అంతర్దృష్టితో కూడిన ప్రదర్శనను ప్రశంసించారు. కళాశాల పరిశోధనారంగాన్ని మార్చ గల సామర్థ్యాన్ని గుర్తించారు. "ఈ సెషన్ మా అధ్యాపకులు, సెయింట్ ఆన్స్ పండితులకు నిజమైన ఉత్ప్రేరకంగా ఉందని, డా.నాగాంజనేయులు నైపుణ్యం, పరిశోధనా ప్రయత్నా లను ఉన్నతీకరించడానికి, సెయింట్ ఆన్స్ ఉన్నత ఎన్ఐఆ ర్ఎఫ్ ర్యాంకింగ్ లను సాధించ డానికి ఒక రోడ్‌మ్యాప్‌ను అం దించింది. బలమైన పరిశోధనా వాతావరణాన్ని పెంపొందించ డానికి, సెయింట్ ఆన్స్ నుండి పునరుద్ధరించబడిన నిబద్ధత తో, ఈవెంట్ ముగిసింది. డా.నాగాంజనేయులు యొక్క విలువైన అంతర్దృష్టి, పరిశో ధనా ఉత్సాహానికి ఆజ్యం పోస్తూ, కళాశాల ఎన్ఐఆర్ఎఫ్ శ్రేష్ఠత దిశగా కొత్త ఉత్తేజకరమై న ప్రయాణాన్ని ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉంది. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, భారతదేశం లోనే ఒక ప్రసిద్ధ ఇంజనీరింగ్ విద్యా సంస్థ అని, 1999లో స్థాపించబడిన ఈ కళాశాల ఇంజనీరింగ్ విభాగాలలో, విభిన్నమైన అండర్ గ్రాడ్యు యేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందని, సెయింట్ ఆన్స్ అకడమిక్ ఎక్సలెన్స్, పరిశోధనను పెంపొందించడానికి కట్టుబడి ఉందని, ఆవిష్కరణ, వృత్తిపర మైన అభివృద్ధి, బాగా గుండ్రం గా ఉన్న గ్రాడ్యుయేట్‌లను ఉ త్పత్తి చేస్తుందని, సమాజానికి అర్థవంతంగా తోడ్పడతాయ న్నారు.

## గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలి

**చీరాల మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ హ్యూమయూన్ కబీర్**



వేటపాలెం, జనవరి 12, ప్రజాపాలన : గెలుపోటములను, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని, ప్రతి అపజయం, భవిష్యత్ విజయా నికి తొలి మెట్టు అని, ప్రముఖ క్రీడాకారుడు, చీరాల మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ హ్యూమయూన్ కబీర్ అన్నారు. వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయతీ పరిధిలోని, రావి జయలక్ష్మి సుబ్బారాయుడు ఇండోర్ స్టేడియంలో, చీరాల మండల స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఆద్యం తం ఉత్కంఠ భరితంగా, ఆసక్తికరంగా జరిగాయి. ఈ పోటీలలో పురుషుల విభాగంలో, షేక్ షాహిద్, కిరణ్ విశేష ప్రతిభ కనబరిచి, విజేతలు గా నిలువగా, మహిళల విభాగంలో కె.సరియు, సిహెచ్.మోనా లు విజేతలుగా విజయాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలను మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు షేక్ హ్యూమయూన్ కబీర్ అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ హ్యూమయూన్ కబీర్, సచి వాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రిత సాయి కళాశాలలో సంక్రాంతి సంబరాలు



కంచికచర్ల జనవరి 12 (ప్రజాపాలనప్రతినిధి) :కం చికచర్ల మండలంలోని పరిటాల సమీపం లోని అమ్రి త సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబ రాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె.రామ్మోహన రావు తెలి య చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మం లో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు మాట్లాడుతూ మన పండుగలు - మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయ ని, ఈ సంక్రాంతి కి ప్రతి ఇల్లు ధన, ధాన్యాలతో, భోగ భాగ్యాలతో కళ కళలాడుతూ ఉంటుందని తెలియ చేశారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శశిధర్ మాట్లా డుతూ సంక్రాంతి పండుగ అంటే అందరికి గుర్తుకు వ చ్చేది రంగ వల్లులు , గాలి పటాలు, గంగిరెద్దుల వా రు, హరి దాసులు అని , ప్రతి ఇంటిని, పశువులను అలంకరించటం జరుగుతుందని తెలిపారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యం లో కళాశాల వి ద్యార్థినులకు రంగవల్లుల పోటీలు, మెహందీ పో టీ లు, గాలి పటాల పోటీలు నిర్వహించి పోటీలో గెలు పొందిన వారికి కళాశాల యాజమాన్యం తరుపున ప్ర శంసా పత్రాలు , మొమెంటోలు, బహుమతులు అంద చేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కోలాటం, రంగ వల్లుల, గంగిరెద్దుల (డూ డూ బసవన్న) వారితో కా ర్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా జరిగింది. కళాశాల విద్యార్థులు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆక ర్షణ గా నిలిచింది. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి పాలిటెక్నిక్ కు చెందిన కె.వర్షిత, కె.హర్షితలు గాలి ప టాల పోటీల్లో ప్రథమ బహుమతి జి.మృణాల్, మె హందీ పోటీల్లో ప్రథమ బహుమతి షేక్ షబాషి కైవసం చేసుకున్నారు. ఈ కారక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్




కలసపాడు ప్రజాపాలన ప్రతినిధి: కలసపాడు జనం కోసం కాశి నాయన మండలం బాలాయపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం కాశి నాయన ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు వివరాల్లోకి వెళితే రహస్య సమాచార మేరకు పేకాట ఆడుతున్న వారిపై దాడి చేయగా అందులో 5630 రూపాయలు నగదు ఆకులు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు రేపు కోర్టుకు హాజరు పరుస్తామని వారు తెలిపారు ఈ దాడిలో సిబ్బంది వెంకటసుబ్బయ్య దాదావలి తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ స్మృతివనం ప్రారంబోత్సవ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం వారు విజయవాడ స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతి వనాన్ని ది.19.01.2024 తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్న నేపథ్యంలో శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా బందర్ రోడ్డులోని స్వరాజ్య మైదానం మరియు పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయు భద్రతా ఏర్పాట్లను, కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో ఈ రోజు స్వరాజ్య మైదానం నందు చేయు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్లు విశాల్ గున్ని, అజిత వేజెండ్ల , మునిసిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సౌత్ ఏ.సి.పి. డా.బి.రవికిరణ్ , ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## గుంటూరు కారం చిత్రం విడుదల సందర్భంగా థియేటర్ వద్ద సంబరాలు



కారంపూడి... జనవరి12...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని వెంకట సాయి పల్నాడు ఐనాక్స్ థియేటర్లో సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమా విడుదల సందర్భంగా థియేటర్ వద్ద సంబరాలు నెలకొన్నాయి కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో థియేటర్ లో అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు అనంతరం డీజే తో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు గణిత అమరయ్య మహేష్ బాబు ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం బద్వేల్ ఇంచార్జ్ అభ్యర్థి రోషన్న



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో పోరుమామిళ్ల టౌన్ 9, 10 వార్డు లోఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న మరియు శ్రీశైలం బోర్డు మెంబర్ సీత వెంకటసుబ్బయ్య మరియు తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ బొజ్జ కార్తీక్ ఎంబిబిఎస్మరియు వారితోపాటుఉ ంటున్న టిడిపి కార్యకర్తలు కమలాపురం ప్రభాకర్ మరియు బొజ్జ చిన్నబాబు బొజ్జ కిషోర్ లక్కిలేని మల్లికార్జున మరియు నాగలకుంట్ల దానం ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు బొజ్జ గోపన్న మరియు కార్యకర్తలు మరియు వందల సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు



కాజీపేట ప్రజా పాలన ప్రతినిధి:ఖాజీపేట మండలం కుమ్మర కొట్టలు గ్రామం "పుస్తక నిక్షిప్త కేంద్రం" నందు స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది పుస్తక నిక్షిప్త కేంద్ర నిర్వాహకులు "వాగ్దాదం శివశంకర్" ముందుగా "స్వామి వివేకానంద" చిత్రపటానికి పూలమాల సమర్పించి అనంతరం మాట్లాడుతూ నరేంద్రనాథ్ దత్తా" నుండి "స్వామి వివేకానంద" మారి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలు దిశలా చాటి , యోగ యొక్క భారతీయ తత్వాలను ప్రపంచానికి పరిచయం చేసిన "స్వామీ వివేకానంద" జన్మించిన "జనవరి 12తేదీ" న భారతీయులు ప్రతీ సంవత్సరం "జాతీయ యువజన" దినోత్సవంగా జరుపుకుంటరని, "స్వామి వివేకానంద" ఈ దేశ యువతకు స్ఫూర్తిదాయకమని అంతేకాకుండా పాశ్చాత్య దేశాలలో అడుగుపెట్టిన మొదటి హిందూ సన్యాసి స్వామి వివేకానందనే అని అన్నారు ఈ కార్యక్రమంలో పుస్తక నిక్షిప్త కేంద్ర నిర్వాహకులు వాగ్దాదం శివశంకర్, గీత, ఆదిత్య, ప్రనవి, ఉదయ్ మొదలగురు పాల్గొన్నారు..

## ఏసుక్రీస్తు ప్రేమను త్యాగాన్ని ప్రజలందరికీ తెలియజేయాలి: బి ఎస్ పాల్



వీరులపాడు జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి వీరుల పాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో దొడ్డదే వరపాడు గ్రామములో జ్యేష్ఠల సంఘ పరిచర్య ప్రా ర్థన మందిరము,పాస్టర్ యేసుదాసు చర్చిలో జరిగిం ది. ఈ ఫెలోషిప్లు పాస్టర్ సంసోను సేవకులనుదేశించి క్రీస్తు సేవకులు గూర్చి ప్రసంగించారు మండల అధ్య క్షులు బిఎస్ పాల్ మాట్లాడుతూ పాస్టర్స్ ఐక్యంగా ఉండి,సేవను విస్తరింపచేయుచు, ప్రతి సమస్య ఎదు ర్కొంటూ, అనేక మందిని క్రీస్తు ప్రేమకు తెలియపరచా లని పిలుపునిచ్చారు.దేశం,రాష్ట్ర క్షేమము కోరకు ప్ర తి నిత్యము సేవకులు ప్రార్థనచేస్తు ఉండాలని కోరా రు.క్రైస్తవుల మీద భయంకరమైన దాడులు జరుగు తున్నాయి గనుక ప్రభుత్వాలు రక్షణగా ఉండి, వారికి రక్షణ కలిగించాలని కోరారు.ఈ సమావేశములో పాస్ట ర్ సీయోను కుమార్, అబ్రహం,శామ్యూల్, మందా స్వామిదాస్, శామ్యూల్ రాజు, ఇమ్మానుయే ల్,యేసు దాసు,రాజేష్ తదితర పాస్టర్స్ పాల్గొన్నారు.

## విధులు సక్రమంగా నిర్వర్తించని ఏవో పై చర్యలు తీసుకోండి

### ఎంపీపీ సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్



గోకవరం ప్రజా పాలన జనవరి 12: విధులు సక్రమంగా నిర్వహించని మండల వ్యవసాయ శాఖ అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీలు మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు డిమాండ్ చేశారు. గోకవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం సుంకర ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ ఏవో రైతుల్ని ఇబ్బందులు గురిచేస్తుందని రైతులు అడిగిన సందేహాలకు ప్రశ్నలకు సమాధానం సక్రమంగా చెప్పడం లేదని ఏవో పనితీరు సక్రమంగా లేదని ఉన్నత అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకుని వ్యవసాయ శాఖ అధికారిని గోకవరం నుండి వేరే చోటకి బదిలీ చేయాలని ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి హాజరైన వ్యవసాయ శాఖ ఏడి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులంతా తమ పంటను ఈ క్రాఫ్ నమోదు చేసుకున్నారని రైతుల పండించిన పంటను లక్ష 35 వేల టన్నులను ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులందరికీ వారు పండించిన పంటకు సొమ్ము చెల్లించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జనవరి నెలాఖరిలోగా రబీ పంటను ఈ క్రాఫ్ట్ నమోదు చేయించుకోవాలని అన్నారు. పశు వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ వైయస్సార్ పశువు బీమా పథకానికి పశు యజమాన్యులందరూ గేదికి 400 రూ.లు గొర్రెకు 40 రూపాయలు చెల్లించి పశువు బీమా పథకం పొందాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ రానున్న కాలంలో మండలంలో వొకేషనల్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మండలంలో అధికంగా సంచరిస్తున్న కోతులు కుక్కలు నియంత్రణకు తక్షణమే చర్యలు చేపట్టాలని మండల పరిషత్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. 2024 2025 సంవత్సరానికి గా 53 కోట్ల 30 లక్షల రూ.లు తో అంచనా బడ్జెట్ ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలతో పార్కు అభివృద్ధి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు జనవరి 12 ప్రజా పాలన ప్రతినిధి :పెనుగంచిప్రోలు గ్రామం నందు గ్రామ సర్పంచ్ వేల్పు ల పద్మకుమారి, సీనియర్ నాయకులు వేల్పుల రవికు మార్ ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయల వ్య యంతో నూతనంగా నిర్మిస్తున్న సామినేని ఉదయ భాను విమలల ఉద్యానవనం అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉద యభాను పరిశీలించారుఈ సందర్భంగా ఉ దయభా ను మాట్లాడుతూ పెనుగంచిప్రోలు గ్రామాన్ని అన్ని వి ధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీ లక్ష్మీ తిరుపత మ్మ వారి దేవస్థానాన్ని 14 కోట్ల రూపాయలతో అభి వృద్ధి చేస్తున్నామని అలాగే 2.18 కోట్ల రూపాయలతో మునేరు అవతల నుండి వాటర్ ట్యాంక్ వరకు పైప్ లైన్ నిర్మాణం, 30 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు, 20 లక్షల రూపాయలతో స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పెనుగంచిప్రోలు దేవస్థానం చైర్మన్ జం గాల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కనక పూడి భాస్కరరావు, జగ్గయ్యపేట పట్టణ కౌన్సిలర్ త న్నీరు నాగేంద్ర, మండల సమైక్య అధ్యక్షురాలు కాకా ని పద్మ తదితర గ్రామ ముఖ్య నాయకులు పాల్గొ న్నారు

## స్వర్ణభారతి ట్రస్టులో అంబరాన్నంటిన సంబరాలు

### వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి లకు నిమ్మరాజు సత్కారం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి : గన్నవరం స్వర్ణ భారతి ట్రస్ట్ లో ఎప్పటిలా భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు దంపతుల నేతృత్వంలో శుక్రవారం జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, వెంకయ్య నాయుడును సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా సత్కరించారు.

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ కి జాతీయ మేధోరత్న జాషువా పురస్కారాలు అందజేత



నందిగామ జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధిజాతీయ క్రైస్తవ సాహిత్య అకాడమీ ఉమ్మడి కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ కి జాతీయ మేధోరత్న, జాషువా పురస్కారాలను అకాడమీ అధ్యక్షులు మట్ట ప్రభాత్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఘంటా వి జయ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు.

## చరణ్ పబ్లిక్ స్కూల్లో స్వామి వివేకానంద 161 జయంతి

గుడివాడ : స్థానిక పెద్దఎరికిపాడలోని చరణ్ పబ్లిక్ స్కూల్లో స్వామి వివేకానంద జయంతి యువ చైతన్య ఎన్విరాన్మెంటల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మాదాసు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని పురష్కరించుకుని వృద్ధులు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వాకర్స్ మహిళా అధ్యక్షురాలు జేవీఎల్ కుమారి,వాకర్స్ అధ్యక్షులు పామర్తి కేశవరావు, మాల్యాద్రి, రామిశెట్టి మురళీ, గడ్డం కృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ నాయకులు విజయవాడ రాఘవయ్య పార్కు వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలతో అలంకరించి ఘన నివాళి అర్పించారు.**

## గోకవరం లో వైకాపా ఆత్మీయ సమావేశం

### జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం...



గోకవరం ప్రజా పాలన జనవరి 12: గతంలో 2009 సంవత్సరములు జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా పనిచేసిన తరుణంలో గోకవరం మండలంలోని తన వెంట ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తోట నరసింహం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తొలిత తోట నరసింహం గోకవరం వచ్చినప్పుడు వైకాపా అభిమానులు కార్యకర్తలు నాయకులు తోట నరసింహానికి అపూర్వమైన స్వాగతం తో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయము నుండి కార్యకర్తలు బైక్ ర్యాలీ గా మెయిన్ రోడ్డు మీదగా పాత బస్టాండ్ వద్ద వున్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కృష్ణునిపాలెం లో గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో గొకవరం మండల వైకాపా కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో శాసనసభ్యులుగా పనిచేసిన సమయంలో తన వెంట ఉండి తన గెలుపుకి కృషిచేసిన పార్టీ కార్యకర్తల కు నాయకుల కు ఎంతో రుణపడి ఉంటానని తోట నరసింహం తెలిపారు. గతంలో తనకు అందించిన సహాయ సహకారాలను 2024 సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తున్న నాకు అదే అభిమానాన్ని చూపించి భారీ మెజారిటీతో తనకు జగ్గంపేట వైకాపా ఎమ్మెల్యేగా గెలిపించాలని నరసింహ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంక శ్రీవల్లి వీరబాబు.మండల వైకాపా కన్వీనర్ పాటి రాంబాబు, వరసాల ప్రసాద్. కర్రీ సూరారెడ్డి,గుల్ల ఏడుకొండలు, మడికి మైనర్ బాబు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన స్నేహ టీవీ క్యాలెండర్ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చే ప్రజాపాలన దినపత్రిక స్నేహ టీవీ క్యాలెండర్ ను ఆ సంస్థ ప్రతినిధుల ఆధ్వ ర్యంలో లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఉ న్నది ఉన్నట్లుగా ప్రజలకు చూపించే ఏకైక పత్రిక ప్రజా పాలనని ఆమె కొనియాడారు ప్రజలకు విషయాలను చేరవేయటంలో పత్రికలు ప్రముఖ పాత్ర వహిస్తున్నా యని ఆమె అన్నారు ఇదేవిధంగా ఈ రాపోనే కొనసా గించాలని ప్రతినిధులను కోరారు ఈ కార్యక్రమంలో రిపోర్టర్స్ ప్రజలు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన స్నేహ టీవీ క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న డి.ఎస్.పి జనార్ధన్ నాయుడు

పట్ట ణం లో స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి జనార్ద న్ నాయుడు ప్రజాపాలన స్నేహ టీవీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజాపాలన పత్రిక నిజాలను నిర్భయంగా రా యటంలో ముందుండే ఏకైక పత్రిక ప్రజాపాలనని ఆ యన కితాబిచ్చారు ఈ పత్రికకు సంబంధించిన ప్ర తినిధులు కచ్చితంగా వ్యవహరిస్తున్నారని ఆయన కి తాబిచ్చారు ఈ కార్యక్రమంలో పత్రికా ప్రతినిధులు ర త్నరాజు రహీం రాజు తదితరులు పాల్గొన్నారు


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు ప్రకటన నం. Dy. CE/GS/SC /01&02/2024/OT, తేది: 10-01-2024**
PUB/0039

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 12-02-2024న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

**క్ర.సం.01, ఇ-టెండరు నం.** 01_GS_SC_24_OT, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ - కాజీపేట -బల్లార్షా - జమ్మికుంట - బిసుగిరి షరీఫ్ స్టేషన్ల మధ్య కి.మీ. 327/11-13 వద్ద LC నం. 23 స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (అప్రోచ్లతో పాటు) యొక్క ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 352284112.13, **బయానా:** రూ. 1911400/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 18 నెలలు, **నెలల్లో నిర్వహణ కాలం:** 36 నెలలు.

**క్ర.సం.02, ఇ-టెండరు నం.** 02_GS_SC_24_OT, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ - కాజీపేట -బల్లార్షా - హసన్పర్తి - ఉప్పల్ స్టేషన్ల మధ్య కి.మీ. 344/18-20 వద్ద LC నం. 12 స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (అప్రోచ్లతో పాటు) యొక్క ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 354737948.55, **బయానా:** రూ. 1923700/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 18 నెలలు, **నెలల్లో నిర్వహణ కాలం:** 36 నెలలు.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు ఎటువంటి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు.
2. కాగోరు టెండరుదారులు అందరు ఆన్లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే బయానాను చెల్లించాలని కోరబడుచున్నారు.
3. ఎటువంటి కారణం తెలుపకుండా టెండరు రద్దు చేసే హక్కు రైల్వే వారికి కలదు.
4. కాగోరు టెండరుదారులు అందరు GSTIN గుర్తింపు నం.లు పొంది, తమ ఆఫరుతో దాఖలు చేయాలని కోరబడుచున్నారు.

**డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతిశక్తి/ సికింద్రాబాద్**

**ఇ-టెండరు ప్రకటన నం. Dy. CE/GS/SC /03/2024/OT, తేది: 10-01-2024**
PUB/0040

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 12-02-2024న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

**క్ర.సం.01, ఇ-టెండరు నం.** 03_GS_SC_24_OT, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్/ గతిశక్తి యూనిట్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద భద్రాచలం రోడ్, మహబూబాబాద్, మధిర, జనగాం, జహీరాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి (అనగా 08 నం.లు) వద్ద ర్యాంప్తో 12M వెడల్పు FOB ఏర్పాటుచేయుట. **సుమారు టెండరు విలువ:** రూ. 774978689.39, **బయానా:** రూ. 4024900/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 10 నెలలు, **నెలల్లో నిర్వహణ కాలం:** 36 నెలలు.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు ఎటువంటి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు.
2. కాగోరు టెండరుదారులు అందరు ఆన్లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే బయానాను చెల్లించాలని కోరబడుచున్నారు.
3. ఎటువంటి కారణం తెలుపకుండా టెండరు రద్దు చేసే హక్కు రైల్వే వారికి కలదు.
4. కాగోరు టెండరుదారులు అందరు GSTIN గుర్తింపు నం.లు పొంది, తమ ఆఫరుతో దాఖలు చేయాలని కోరబడుచున్నారు.

**డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతిశక్తి/ సికింద్రాబాద్**
A0044

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్లోడింగ్ కోసం వెబ్సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 13, జనవరి 2024

## నెహ్రూ భావదీప్తి,'అయోధ్య' ప్రశ్నలు

'బాబ్రీ మసీద్‌ను కూల్చి వేసింది శివసైనికులు. 17 నిమిషాల వ్యవధిలో ఆ పనిని పూర్తి చేశారు. అక్కడే ఉన్న భారతీయ జనతా పార్టీ వారు తమ కర్తవ్యాన్ని దాదాపుగా విడిచిపెట్టారు. పైగా ఆ కర్మభూమికి దూరంగా వెళ్లిపోవడమూ జరిగింది. శివసైనికులు మాత్రమే ధైర్యంగా నిలబడి, తెగువతో వ్యవహరించి లక్ష్యాన్ని సాధించారు. అవును, అయోధ్యలో రామమందిరం మా సృష్టి ...' శివసేన ఎంపీ, అధికార ప్రతినిధి సంజయ్ రౌత్ ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో ఉద్ఘాటించారు. డిసెంబర్ 1992, జనవరి 2024 సంవత్సరాల మధ్య భారత రాజకీయాలు ఎంతదూరం ప్రయాణించాయో రౌత్ వ్యాఖ్యలు చెప్పకనే చెప్పాయి. ఆనాడు అంటే 1992లో బీజేపీ, శివసేనలు కుశ లవులుగా ఉండేవి కదా. నేడు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన మహారాష్ట్రలో 'మహా వికాస్ అఘాడి' సంకీర్ణంలో ఒక భాగస్వామిగా ఉన్నది. కాంగ్రెస్ సైతం ఆ కూటమి లోనే ఉన్నది. అయోధ్య వివాదంపై శివసేన నాటి నుంచీ నేటి వరకూ ఒకే దృఢ వైఖరితో వ్యవహరిస్తూ వస్తోంది. సందేహం లేదు. 1992లో శివసేన సర్వాధినేత బాల్ ఠాక్రే సగర్వంగా ఇలా చెప్పుకున్నారు: 'మా కుర్రాళ్లే అయోధ్యలో ఆ పనిని పూర్తి చేశారు.' మరి లౌకికవాదమే తమ విధానమని చెప్పుకునే రాజకీయ పక్షాలు ఎలా వ్యవహరించాయి? నైతిక సందిగ్ధతకు గురయ్యాయి. అనైతికంగా రాజీ పడ్డాయి. జాతీయవాదానికి మతపరమైన భాష్యాలకు లొంగిపోయాయి. ఇది రాజీ పడడం కాక మరేమిటి? లౌకికవాద పార్టీల ఇటువంటి నికృష్ట ప్రవర్తన కారణంగానే రాజకీయ హిందూత్వ తిరుగులేని రీతిలో ప్రజల మనసులలోకి, హృదయాలలోకి పురోగమించింది. ఇదెంత విడ్డూరమో అంతకంటే అధికంగా అసంగతం. ఆ అయోధ్య వ్యవహారం మూడు దశాబ్దాల అనంతరం కూడా దేశ రాజకీయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తోంది. ఇది సార్వత్రిక ఎన్నికల సంవత్సరం. మరి కొద్ది రోజుల్లో అయోధ్యలో అద్వితీయంగా నిర్మించిన రామమందిరానికి ప్రాణప్రతిష్ఠ జరగనున్నది. ఈ మహద్ఘటనను ఆధారంగా చేసుకుని ఎన్నికలలో చరిత్రాత్మక విజయం సాధించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృత నిశ్చయంతో వ్యవహరిస్తున్నారు. ఆయన ప్రస్తుత రాజకీయమంతా అదే లక్ష్యంతో సాగుతున్నది. మరి ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ తన వైఖరి ఏమిటో సుస్పష్టంగా ఎందుకు వ్యక్తం చేయలేకపోతోంది? మన దేశంలో అపూర్వ టెలి కమ్యూనికేషన్స్ విప్లవానికి ప్రధాన కారకుడు, కాంగ్రెస్ పార్టీ అంతర్జాతీయ విభాగానికి అధిపతి అయిన శామ్ పిట్రోడా ఇటీవల ఒక ప్రాసంగిక ప్రశ్న వేశారు: 'ఇప్పుడు మన ప్రజలకు అత్యవసరమయింది రామ మందిరమా? లేక నిరుద్యోగిత, ద్రవ్యోల్బణ సమస్యల పరిష్కారమా?'. చాలా ఉపయుక్తమైన ప్రశ్న, సందేహం లేదు. అయితే కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం వెన్వెంటనే ఈ వ్యాఖ్యలకు తనకు తానుగా దూరం జరిగింది. ఆ వ్యాఖ్యలు శ్యామ్ పిట్రోడా వ్యక్తిగత అభిప్రాయాలే కాని, పార్టీ దృక్పథాన్ని ప్రతిబింబించేవి కావని' ఏఐసిసి ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. రామ మందిరం ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అందుతున్న ఆహ్వానాలను ఆమోదించే విషయంలో కూడా కాంగ్రెస్ నాయకత్వం ఊగిసలాట వైఖరినే ప్రదర్శిస్తోంది. రెండు అవాంఛనీయ ప్రత్యామ్నాయాల మధ్య చిక్కుకుంది. నవ భారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ నిర్దేశించిన లౌకికవాద పథంలో దశాబ్దాల పాటు ముమ్ముందుకు సుస్థిరంగా ప్రస్థానించిన కాంగ్రెస్‌లో ఇప్పుడు రామ మందిరం ప్రారంభోత్సవానికి అందిన ఆహ్వానాలపై ఎందుకు అయోమయంలో కొట్టుమిట్టాడుతోంది? అంగీకరిస్తే లౌకికవాద నిబద్ధత ఏమయ్యేట్టు? తిరస్కరిస్తే 'హిందూ వ్యతిరేక పార్టీ'గా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తేందుకు ప్రత్యర్థిపక్షాలు ఒక క్షణమూ సంకోచించవు. ప్రజాభిప్రాయాన్ని హిందూత్వ శక్తులు ఎంతగా ప్రభావితం చేస్తున్నాయో కాంగ్రెస్ సందిగ్ధ పరిస్థితి స్పష్టం చేస్తోంది. మత ప్రమేయ రాజకీయాలు, ముఖ్యంగా హిందూత్వ శక్తుల సవాళ్లను కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ఎదుర్కొంటూ వస్తోంది. అయితే ఆ రాజకీయ ప్రతిస్పందనలలో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన, అదీ హింసాత్మకంగా వస్తుందేమోనన్న భయం కాంగ్రెస్ ప్రతిస్పందనలను సదా ఆవరించి ఉండటం ఒక కొట్టివేయలేని వాస్తవం. 1980 వ దశకం రాజకీయ పరిణామాలను ఒకసారి అవలోకించండి. ఇందిర, రాజీవ్ లిరువురూ అటు లౌకికవాద, ఇటు మతవాద శక్తులు రెండింటితోనూ సరిసమానంగా వ్యవహరించడానికే ప్రయత్నించారన్న విషయం స్పష్టమవుతుంది. ఆ ఇరువురి సారథ్యంలోని ప్రభుత్వాల విధానాలనూ ఆ వైఖరే ప్రభావితం చేసింది. బాబ్రీ మసీద్ ద్వారాలను తెరువడం, ఆ వివాదాస్పద స్థలం వద్ద శిలాన్యాస్‌కు అనుమతించడం హిందూ బృందాలను బుజ్జగించడానికి కాగా, షాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడం, 'శాటానిక్ వర్సెస్'పై నిషేధం విధించడం ముస్లిం మత ఛాందసవాదులను సంతృప్తపరచడానికే అనడంలో సందేహం లేదు. ఓటు బ్యాంకులను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఇటువంటి రాజకీయ నిర్ణయాలు బహుళ మతాలకు ఆలవాలంగా ఉన్న భారతీయ సమాజంలో నిజమైన లౌకికవాద ప్రభావాలను బలహీనపరిచాయి. అ?సలు లౌకికవాదం పట్ల ప్రజల్లో తిరస్కారభావాన్ని పెంపొందించడానికే ఆ రాజకీయ సంకోచాలు ఎంతైనా తోడ్పడ్డాయి. 1992 డిసెంబర్‌లో దేశం నలుమూలల నుంచీ లక్షలాది కరసేవకులు అయోధ్యకు తరలి వచ్చినప్పుడు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రభుత్వం వ్యవహరించిన తీరునూ అటువంటి భయమే ప్రభావితం చేసిందనడంలో సందేహం లేదు. అయోధ్యలోని వివాదాస్పద కట్టడాన్ని పరిరక్షించడం నరసింహారావు ప్రభుత్వ విధ్యుక్త ధర్మం. అయినా కరసేవకుల వెల్లువను ప్రభుత్వం ఉపేక్షించింది. ఫలితంగానే బాబ్రీ మసీద్‌ను ప్రభుత్వం రక్షించలేక పోయింది. దరిమిలా చెలరేగిన మత ఘర్షణల్లో వందలాది అమాయకుల ఊచకోతలు సంభవించాయి. ప్రభుత్వం దృఢసంకల్పంతో వ్యవహరిస్తే అలా జరిగేదేనా? ఇక ఇటీవలి సంవత్సరాలలో కాంగ్రెస్ నాయకులు నుదుట బొట్టు పెట్టుకుని మరీ తాము నిష్ఠాగరిష్ఠులమైన హిందువులమని చాటుకుంటున్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ప్రతీచోటా రాహుల్ గాంధీ విధిగా దేవాలయాలను సందర్శిస్తున్నారు. ఆలయాలలో పూజలు నిర్వహిస్తున్నారు. తాను శివభక్తుడినని, జంధ్యం ధరించిన హిందువునని రాహుల్ అనేక విధాలుగా చెప్పుకుంటున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక కచ్చితమైన నిబద్ధతతో లౌకికవాద విధానాలను అమలుపరచకపోవడం వల్లే ఇప్పుడు ఆ పార్టీ ఆ భావజాలం విషయంలో తీవ్ర ప్రతికూలతను ఎదుర్కొంటోంది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# విద్యార్థుల పార్లమెంట్ మార్చ్ ఎందుకు ?

భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై దాడి ప్రమాదకరమైన స్థాయిలోకి చేరుకుంది. ఆర్ఎస్ఎస్ మద్దతుతో దేశ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు పన్నుతున్నారు. దేశ విద్యారంగాన్ని కషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశంలో వందేళ్ళ ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ మన విద్యారంగంలో ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల విలువలపై సంఘ పరివార్ శక్తులు మరింత దాడికి పూనుకునే ప్లాన్ చేస్తోంది. జనవరి 12న దేశంలో 16 విద్యార్థి సంఘాలు మొదటి సారిగా 'యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా' పేరుతో 'మార్చ్ టూ పార్లమెంట్'కు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా వేలాది మంది విద్యార్థులు ఢిల్లీ వీధుల్లో ఈ కార్యక్రమానికి పూనుకున్నారు. భారత దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై దాడి ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంది. ఆర్ఎస్ఎస్ మద్దతుతో దేశ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు పన్నుతున్నారు. దేశ విద్యారంగాన్ని కషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. చివరకు పాఠ్యపుస్తకాల నుండి 'ఇండియా' అనే పేరును తొలగించే ప్రయత్నం ప్రారంభించారు. దేశంలో వందేళ్ళ ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ మన విద్యారంగంలో ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల విలువలపై సంఘ పరివార్ శక్తులు మరింత దాడికి పూనుకునే ప్లాన్ చేస్తోంది. **ఎన్ఇపి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం**: మన దేశంలో విద్యా హక్కును రాజ్యాంగంలోనే పొందుపర్చారు. బిజెపి నూతన విద్యా విధానాన్ని (ఎన్.ఇ.పి) అమలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కును కబళిస్తోంది. అందరికీ విద్య అందాలనే లక్ష్యంతో రాజ్యాంగ సవరణ చేసి మరీ చట్టం చేస్తే (విద్యాహక్కు చట్టం-2009) మోడీ ప్రభుత్వం ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కనీసం రాష్ట్రాలతో సంప్రదించకుండా పార్లమెంట్‌లో చట్టం చేసింది. రాష్ట్రాలకు సమాఖ్య హక్కులను కూడా లేకుండా నియంతృత్వ శాసనాలు చేసింది. ఎన్.ఇ.పి వలన పాఠశాలలు విలీనం, మూసివేత, దూర ప్రాంత హైస్కూళ్లకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడి డ్రాపవుట్లు పెరిగి విలువలు లేని శ్రామికులుగా బాలలు మారతారు. కేవలం పాఠశాల విద్య మాత్రమే కాదు. సిలబస్ రూపకల్పన, పరీక్షల విధానం, శిక్షణా కార్యక్రమాలను నూతన విద్యా విధానం రూపంలో కేంద్రం రాష్ట్రాల నుండి గుంజుకుంటున్నది. ఎన్.ఇ.పి వలన ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్య కేంద్రీకరణ చేసే సంస్కరణలను బిజెపి ఈ విద్యా విధానంతో తీసుకుని వస్తున్నది. పాఠశాల విద్యలో 3,4,5 తరగతుల విలీనం, సిబిఎస్ఇ సిలబస్ ప్రవేశ పెట్టడం, ఎన్.జి.వో ధార్మిక సంస్థలను అనుమతించడం, వాలంటీర్లను నియమించడం, హిందీ, సంస్కృతను బలవంతంగా రుద్దడం, మల్టీ ఎగ్జిట్స్ పేరుతో పాఠశాల స్థాయి నుండి వృత్తి విద్య కోర్సులు, సిబిసిఎస్ అమలు, యూనివర్శిటీల వికేంద్రీకరణ, విదేశీ యూనివర్శిటీలకు ఆహ్వానం లాంటి సంస్కరణలు వలన మన దేశ విద్యారంగం ప్రభుత్వ బాధ్యత నుండి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు బదలాయింపు చేసే కుట్రలు




చేస్తూ బిజెపి విద్యను కార్పొరేటీకరిస్తున్నది. రాజ్యాంగ మౌళిక విలువలైన ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సమానత్వం, సాంస్కృతిక, భాషా వైవిధ్యం లాంటి వాటిని ఎన్.ఇ.పి విస్మరిస్తున్నది. విశ్వవిద్యాలయాలలో మహిళల రక్షణకు కమిటీలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, విద్యార్థి సంఘాల ఎన్నికలు, నిధుల కేటాయింపుల గురించి స్పష్టత లేకుండా దేశ విద్యా వ్యవస్థను విదేశీ, కార్పొరేట్ శక్తులకు బిజెపి అప్పజెప్పే కుట్రలు చేస్తున్నది. మూఢ విశ్వాసాలు, మత భావాలను ముఖ్యంగా మనువాద భావజాలాన్ని రుద్దేలా ఉన్నది. ప్రస్తుతం మాతృభాషతో పాటు ఇంగ్లీష్, హిందీ భాషలు అమలవుతున్నాయి. కానీ ఎన్ఇపి లో సంస్కృతం, హిందీని బలవంతంగా అమలు చేసే ప్రమాదమున్నది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఆధునిక యుగంలో సంస్కృతం, హిందీ భాషలను నేర్చుకుని విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడతారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించకుండా యంత్రాలుగా తయారు చేసే విద్యావిధానాన్ని ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో బిజెపి రూపొందించింది. ఇప్పటికే నూతన విద్యావిధానం అమలు చేస్తున్న రాష్ట్రాలలో అనుభవాలు కూడా చూస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విద్యా సంవత్సరం 3 లక్షల 80 వేల మంది విద్యార్థులు డ్రాపవుటయి పాఠశాలకు దూరంగా ఉన్నారంటే ఎంతటి ప్రమాదం పొంచి వున్నదో మనం అర్థం చేసుకో వచ్చు. విశ్వవిద్యాలయాల బయట ఉన్న ప్రతి కళాశాల స్వయంప్రతిపత్తి గల కళాశాలగా మారాలనేటటువంటి వ్యవస్థాగత విషయాలు అనేకం ఈ విధానంలో ఉన్నాయి. 1986లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యావిధానంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసలు ఎజెండా అయిన విద్యా వ్యాపారీకరణ మాత్రం బేషుగ్గా అమలు జరిగింది.

1986 విధానం మాదిరిగానే ప్రస్తుత నూతన విధానంలో కూడా కొన్ని అనుకూల విషయాలతో పాటు పాలకుల ప్రధాన ఎజెండా కూడా ఉన్నది. ప్రధానంగా బిజెపి మతోన్మాదాన్ని, హిందూత్వ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్లల్లోకి చొప్పించాలనుకుంటున్నది. తిరోగమన దిశలో నూతన జాతీయ విద్యావిధానాన్ని మోడీ ప్రభుత్వం రూపొందించింది. ఇది విద్య ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ కోసమే. ఇది పేద విద్యార్థులు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. **విద్యారంగంపై కేంద్రం బుల్డోజర్**: బిజెపి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి చరిత్రను మార్చే చర్యలు ప్రారంభించింది. యుజిసి, ఎఐసిటిఇ తోపాటు ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వారినే ఛైర్మన్,వీసీలుగా నియమిస్తున్నది. మనువాద భావజాలాన్ని విద్యారంగంలోకి చొప్పిస్తున్నది. అందుకనుగుణంగా సిలబస్ రూపకల్పన చేస్తున్న ది. భగవద్గీతను చదవాలంటూ పాఠ్యాంశాల్లో చేర్చుతున్నది. మహాత్మా గాంధీ, అంబేద్కర్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమయోధుల చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగిస్తున్నది. ఆర్ఎస్ఎస్ నాయకులైన హెడ్గేవార్, వి.డి సావర్కర్ వంటి వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థులకు బోధిస్తున్నది. చరిత్రను వక్రీకరిస్తున్నది. గాంధీ జీవితం, ఆయన కృషి, గాంధీ హత్య, ఆర్ఎస్ఎస్ పై నిషేధం లాంటి అంశాలను తొలగించారు. కర్ణాటకలో టిప్పు సుల్తాన్, బసవన్న, పెరియార్ జీవిత చరిత్రలను తొలగించారు. ఎన్‌సిఇఆర్‌టి డార్విన్ సిద్ధాంతం, మొఘల్ చరిత్రలు లాంటి అంశాలను తొలగిస్తున్నారు.

యూనివర్శిటీలలో ప్రశ్నిస్తున్న వారికి నోటీసులు ఇచ్చి బెదిరించడం, ప్రభుత్వ యూనివర్శిటీల ఫీజులు భారీగా పెంచడం చేస్తున్నారు. విద్యను కాషాయీకరించడం, పి.హెచ్.డి విద్యార్థులకు ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, స్కాలర్‌షిప్పులు అందించకుండా నిర్లక్ష్యం చేయడం, మధ్యాహ్న భోజనానికి నిధులు ఇవ్వకపోవడం ప్రధానంగా ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రైవేటు, విదేశీ, కార్పొరేట్ శక్తులను ఆహ్వానించి తన భాధ్యత నుండి తప్పుకునే కుట్రలు చేస్తోంది. అణగారిన వర్గాల నుంచి వచ్చిన వారిని వివక్షకు గురిచేస్తున్న చర్యలు తీసుకోకపోవడం, వివక్షను రూపుమాపేందుకు చర్యలు లేకపోవడంతో రోహిత్ వేముల లాంటి వారు ఉన్నత విద్యాసంస్థలలో ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు. వివక్షకు వ్యతిరేకంగా 'రోహిత్ యాక్టు' తేవాలని డిమాండ్ చేస్తున్నా కేంద్రం కనీసం పరిగణనలోకి తీసుకోవ డం లేదు. ఐఐటీలు, ఐఐఎంలలో ఆదివాసీ, గిరిజన, దళితులకు చెందాల్సిన పోస్టు లను భర్తీ చేయకుండా ఖాళీగా పెడు తోంది. ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థినులపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయకుండా బిజెపి నిర్లక్ష్యం చేస్తున్నది. మేం అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఏర్పడి పదేళ్లయినా ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. నేషనల్ శాంపిల్ సర్వే లెక్కల ప్రకారం నేడు దేశంలో 17 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మోడీ ప్రభుత్వం రావడానికి ముందు 2013-14లో 4.9 శాతం ఉన్న నిరుద్యోగిత రేటు నేడు 7.28 శాతానికి చేరుకుంది. 75 సంవత్సరాల భారతావనిలో మొదటిసారి నిరుద్యోగిత రేటు ఈ స్థాయిలో పెరిగింది. గ్రామీణ నిరుద్యోగిత రేటు 10.82 శాతం, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 8.44 శాతం ఉంది. ఈ ఖాళీలు భర్తీ చేయకుండా బిజెపి అంబానీ, అదానీ సేవలో తరిస్తున్నది. ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలలోనే నిరుద్యోగం ఎక్కువగా ఉంది. మొన్న పార్లమెంటు సమావేశాల్లో 'పొగ బాంబు'లు విసిరి మరీ తమ నిరసన తెలిపిన యువకులు నిరుద్యోగానికి వ్యతిరేకంగాను, రాజ్యాంగ రక్షణకు నినాదాలు చేశారు. అందుకే భారత దేశంలో ఉపాధిని గ్యారెంటీ చేయాలని విద్యార్థి, యువజనులు నిత్యం ఆందోళన చేస్తూనే ఉన్నారు. సంఘ్ పరివార్ దాడులకు వ్యతిరేకంగా దేశంలో విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల వామపక్ష విద్యార్థి సంఘాలు జనవరి 12న 'సేవ్ ఎడ్యుకేషన్-సేవ్ ఇండియా', 'రిజెక్ట్ ఎన్.ఇ.పి-రిజెక్ట్ బిజెపి' నినాదంతో మార్చ్ టూ పార్లమెంట్ నిర్వహిస్తున్నారు. భవిష్యత్ భారతదేశాన్ని ఈ ఫాసిస్టు మూకల నుండి కాపాడుకునేందుకుగాను ప్రతి ఒక్కరూ పార్లమెంట్ మార్చ్‌కి మద్దతు తెలపాల్సిన అవసరం ఉంది.

# ఇరుగు పొరుగు



ఇప్పటికే సరిహద్దు దేశాలతో భారత ప్రభుత్వానికి సత్సంబంధాలు కొరవడిన నేపథ్యంలో తాజాగా మాల్దీవులతో సరికొత్త వివాదం తలెత్తడం కలవరపరుస్తోంది. హిందూ మహాసముద్రంలో కేవలం ఐదు లక్షల జనాభా కలిగిన ఆ ద్వీప దేశంతో ప్రపంచంలో అతి పెద్ద జనాభా గల ఇండియా వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశమవుతోంది. మాల్దీవులకు చెందిన ముగ్గురు ఉపమంత్రులు భారత ప్రధాని నరేంద్ర మోడీని టెర్రరిస్ట్ గా, విదూషకుడిగా అభివర్ణిస్తూ ఆయన ఇజ్రాయిల్‌కు తొత్తు అన్న వ్యాఖ్యానాలను తమ వ్యక్తిగత సోషల్ మీడియా అకౌంట్లో పోస్ట్ చేశారు. అవి తీవ్ర అభ్యం తరకరమైన వ్యాఖ్యలనడంలో ఎలాంటి సందేహము లేదు. ప్రతి ఒక్కరూ వాటిని ఖండిస్తారు కూడా! అవి ఆ యా మంత్రుల వ్యక్తిగత వ్యాఖ్యలే తప్ప ప్రభుత్వ వైఖరి కాదు అని మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు స్పష్టం చేయడమే గాక తదనంతరం ఆ ముగ్గురిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేశారు. కాబట్టి ప్రధాని నరేంద్ర మోడీ పట్ల చేసిన వ్యాఖ్యలు వారి వ్యక్తిగతమైనవే తప్ప మాల్దీవుల ప్రభుత్వం లేదా ఆ దేశ ప్రజలందరి అభిప్రాయంగా భావించడానికి ఎంత మాత్రమూ తావులేదు. అయినా మాల్దీవులకు భారత్ నుండి యాత్రికులు ఎవరూ వెళ్లరాదని విమాన సర్వీసులను రద్దు చేయడం వంటి తీవ్రమైన చర్యలు చేపట్టడం పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వంటివి. మాల్దీవులకు యాత్రికుల ద్వారా లభించేది ప్రధాన ఆదాయం. ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం స్థూల ఆదాయంలో మూడవ వంతు యాత్రికుల నుండే లభిస్తోంది. పర్యాటకుల సంఖ్యలో తొలి రెండు స్థానాల్లో భారత్, రష్యా ఉన్నాయి. అంటే భారత యాత్రికుల నుండి లభించే ఆదాయం మాల్దీవుల ప్రజల జీవనోపాధికి ఎంతగానో తోడ్పడుతోంది. ముగ్గురు వ్యక్తులు తమ సోషల్ మీడియా ఎకౌంట్లలో చేసిన వ్యాఖ్యలకు ఆ దేశంలోని సామాన్య ప్రజానీకం పొట్టకొట్టడం భావ్యం కాదు. ఈ అంశంపై ఇప్పటికే మాల్దీవుల లోని మన రాయబారి ఆ ప్రభుత్వానికి తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేశారు. అంతేగాక ఢిల్లీలోని ఆ దేశ రాయబారిని విదేశాంగ శాఖ పిలిపిం చుకొని మందలించిన విషయం అందరికీ తెలిసిందే. మాల్దీవుల సర్కారు కూడా వెంటనే ఆ దుందుడుకు మంత్రులను బర్తరఫ్ చేయడంతో పాటు ఆ వ్యాఖ్యలు ప్రభుత్వానివి కావని స్పష్టం చేయడం దిద్దుబాటు చర్యల్లో ముఖ్యమైన అంశం. ఈ నేపథ్యంలో మాల్దీవులకు వెళ్లే భారత యాత్రికులను నిరుత్సాహపర్చడం, నిరోధించడం ఎవరికీ శోభస్కరం కాదు. అంతేగాక భారత రక్షణ రీత్యా కూడా మాల్దీవులు ఒక మిత్ర దేశంగా ఉండడం ఎంతో అవసరం. ఆ దేశానికి 1965లో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ భారత్‌కు మిత్ర దేశంగానే ఉందన్న విషయం మరువరాదు. అయితే, ఇటీవలి ఎన్నికల తరువాత కొద్దిగా తేడాలు వచ్చిన మాట నిజం.

# అంగన్వాడీల సమస్యలు నాయుడు దృష్టికి

నరసాపురం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) :తమ డిమాండ్ల పరిష్కారం కొరకు గత నెల రోజులుగా అంగన్వాడి వర్కర్లు నిరవధికంగా ఆందోళన చేస్తున్నారు. తమ వేతనాలను 26 వేలకు పెంచాలని, ప్రతి నెలా నిర్వహణ ఖర్చులు, అద్దె బకాయిలు చెల్లించాలని తదితర డిమాండ్లతో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు దీక్ష శిబిరంలో పాల్గొనడంతో కొంతమంది అనారోగ్యానికి గురయ్యారు. ప్రభుత్వంతో పలు దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ ఫలించలేదు. అంగన్వాడి ఆయాలు, టీచర్లకు ఇచ్చే జీతాలను పెంచేందుకు ప్రభుత్వం ససేమిరా అంటుంది. ఈ నెల రోజులలో అనేక రకాలుగాఆందోళన కొనసాగించారు.అన్ని రాజకీయ పార్టీలు వీరికి సంఘీభావం ప్రకటించాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ను ఆయన నివాసంలో కలిశారు. ఆందోళన చేయటం వల్ల 11,500 ఉండే జీతం ఈనెల 8,400 వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాల్లో రుచికరమైన పిండి వంటలు తయారు చేసి అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఐదు నెలలకు ఒకసారి అద్దె బకాయిలు, నిర్వహణ ఖర్చులు ఇచ్చేవారని, ఎంతకాలం అప్పులు చేసి అంగన్వాడి కేంద్రాలను నిర్వహించగలమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన కూటమి అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# ధనుర్మాసం సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి కూడారై మహోత్సవం



కారంపూడి...జనవరి12...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి అమ్మవారికి కూడారై పాత్రలలో పాయసాన్ని నివేదనగా ఏర్పాటు చేసిన దేవస్థానం అర్చకులు కొమండూరి సత్యనారాయణ ప్రసాదాచార్యులు బ్రహ్మ ముహూర్తంలోనే పూజా కార్యక్రమాలు ప్రారంభించి ధనుర్మాసం మొదటి రోజు నుంచి తెల్లవారుజామున మహిళలందరూ తిరుప్పావై, పాశురాలు, విష్ణు సహస్రనామ స్తోత్రాలు పట్టించి ఈరోజు ఆండాళ్ అమ్మ వారికి కూడారై పూజా మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది వచ్చిన భక్త మహాశయులందరికీ అర్చకులు ప్రసాదాచార్యులు పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దేవస్థాన చైర్మన్ చల్ల వీర్ల వరప్రసాదరావు మరియు పాలకవర్గం కమిటీ. ధనుర్మాస మొత్తం గోత్రనామ పూజ రాసిన భక్తులకు కొమండూరి రాజ్యలక్ష్మి చేతుల మీదుగా అమ్మవారి చిత్రపటం ప్రసాదాన్ని అందజేశారు. 27వ పాశురములో గోపికలందరూ కలిసి వారు తయారు చేసిన పాయసాన్ని శ్రీకృష్ణ పరమాత్మకు నివేదనగా సమర్పించి అందరూ కలిసి భుజించడం జరిగినది కావున ధనుర్మాసంలో ఆండాళ్ అమ్మవారికి కూడారై పాత్రలలో పాయసం ఏర్పాటు చేసి నివేదనగా సమర్పిస్తారు అని అర్చకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆకలి తీర్చిన పాల్ విజయ్ కుమార్ ఫ్యామిలీ

గోకవరం ప్రజా పాలన జనవరి 12: మండల కేంద్రమైన గోకవరం తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని దీక్షలు చేపట్టి 32 రోజులకు చేరిన విషయం విధితమే. ఈ సందర్భంగా గోకవరం మండలంలో వివిధ పాఠశాలలో



అధ్యాపకునిగా, ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్ గా పని చేసి రిటైర్ అయిన పాల్ విజయ్ కుమార్ వీరి సతీమణి స్కూల్ అసిస్టెంట్ నిడిగట్ల ఉషా దేవి 32 రోజులుగా నిరసన దీక్షలు చేపడుతూ,చాలీచాలని జీతాలతో జీవితాలు గడుపుతూ,ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు మేము సైతం అంటూ సుమారు 150 మంది అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ శనివారం రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ మహిళా విభాగం సబ్ నాయకురాలు,సంజీవయ్య నగర్ ఎంపీపీ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నిడిగట్ల ఉషా దేవి విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం ఇరవై వేల రూ. తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని,మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఐ.సి.డీఎస్ కి బడ్జెట్ పెంచాలని,ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని, హెల్పర్ల కు ప్రమోషన్పై నిబంధనలు రూపొందించాలని, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉ ద్యోగం,భీమ ఇవ్వాలని. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు, పెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సెంటర్లకు వేసిన తాళాలను బద్దలు కొట్టి అంగన్వాడి స్థానంలో వాలంటీర్లను పెట్టి సెంటర్లను నడపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెక్టార్ నాయకురాలు ఎం మాలతి, జి విజయ్ కుమారి,ఎం భాస్కర్,పి ధర్మకుమారి మాట్లాడుతూ ఈరోజు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేసినటువంటి చెవల పాల్ విజయ్ కుమార్ మాస్టర్,ఉషా దేవి మేడం దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధికి చిరునామాగా నందిగామ..

### అభివృద్ధిలో స్పీడ్ గా దూసుకెళ్తున్న మొండితోక సోదరులు మం త్రి జోగి రమేష్



నందిగామ జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో రూ.22 లక్షల వ్యయంతో ఆధునికరించిన డా"బా బు జగజ్జీవన్ రామ్ భవన్ ను.. రూ.60 లక్షల వ్య యంతో నిర్మించిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్ – డా"జగ నన్న వాక్ వే ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివ ర్యులు జోగి రమేష్ ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట ఎ మ్మెల్యే సామినేని ఉ దయభాను ఎమ్మె ల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రారంభించారు ఈ సం దర్భంగా మంత్రి మాట్లాడుతూముఖ్యమంత్రి వైయస్ జగనన్న ప్రతి ఇంటికి సంక్షేమ అందిస్తుంటే.. నందిగా మ ఎమ్మెల్యే డాక్టర్ జగనన్న పట్టణాన్ని అభివృద్ధి దిశ గా పరుగులు పెట్టిస్తున్నారన్నారుఈ నాలుగున్న రేళ్ల లో నందిగామ పట్టణ అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మె ల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుదే నన్నా రుమంత్రిగా ఉన్న నేనే సి.ఎస్.ఆర్. నిధులను తీసుకు రాలేదు.నిధులను ఎలా తీసుకురావాలో.ఎక్కడ తీసు కురావాలోఎలా అభివృద్ధి చేయాలోఅనే విషయంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లను ఆదర్శం గా తీసుకోవాలన్నారుఈ కార్యక్రమాల్లో స్థాని క ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొ న్నారు

# స్వామి వివేకానంద స్ఫూర్తే ఆదర్శం..



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని మంచివైపు అడుగులేస్తూ విన్నూత్న మార్పుతో ఆదర్శవంత మైన సింగలూరు గ్రామాన్ని, కృషీవలుడు డాక్టర్ బండారు సేవలను చూచి పులకించానని, అభినందిస్తున్నానని, అండగా వుంటానని గుడివాడ డిఎస్పీ పి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం గుడ్లవల్లేరు మండలం సింగలూరులో స్వామి వివేకానంద 161వ జయంతోత్సవాన్ని భాగ్య విధాత ఛారిటబుల్ ట్రస్టు, భారత వికాస్ పరిషత్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా డిఎస్పీ పి శ్రీకాంత్ మాట్లాడుతూ మార్పును కోరండి మంచిని ఆస్వాదించండి బిడ్డలను క్రమశిక్షణతో పెంచండి అభివృద్ధిచెంది ఆదర్శంగా నిలవాలంటూ ఆకాంక్షించారు. విశిష్ట అతిథి గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి కరుణ కుమార్ మాట్లాడుతూ సవాళ్ళను అధిగమించి ధైర్యంతో ముందడుగు వేయమన్న వివేకానందను స్ఫూర్తిగా తీసుకున్న భక్తి తిలకమైన బండారు శ్యామ్ కుమార్ పోరాట పటిమను ప్రస్తుతించకుండా వుండలేనన్నారు. అదేవిధంగా కనిపించని దేవుళ్ళను మొక్కే మనం కని పెంచిన వారిని, గ్రామాలను లక్ష్యపరుద్దామన్నారు. గౌరవ అతిథులు భారత వికాస్ పరిషత్ సలహాదారు సిహెచ్ విజయ కుమార్ మాట్లాడుతూ గురు పరంపరతో ప్రపంచానికే వెలుగు చూపే చెక్కుచెదరనిది భరతజాతి సంస్కృతని, దానికి సింగలూరు గ్రామం, డాక్టర్ బండారు తార్కాణమన్నారు. ఏఎన్నార్ కళాశాల కార్యదర్శి కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు, మాట్లాడుతూ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి డాక్టర్ బండారు కృషిని అభినందిచారు. అలాగే భారత వికాస్ పరిషత్ అమరావతి అధ్యక్షుడు రూప్ చంద్ జైన్ మాట్లాడుతూ డాక్టర్ బండారు నాయకత్వ స్ఫూర్తి, మానవతా దృక్పథం అనన్యసామాన్యమన్నారు. తొలుత స్వామి వివేకానంద విగ్రహానికి డిఎస్పీ తదితరులు పూలమాలాకృతం చేసి, కోదండ రామచంద్రస్వామి ఆలయంలో పూజలు జరిపారు. అనంతరం సభాధ్యక్షులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ మట్లాడుతూ 18 సం.ల క్రితం ఓగ్నీ తుఫాను తో ఆరంభమైన సేవా పరంపర కమ్యూనిటీ హాల్ నిర్మాణం, వివేకానంద విగ్రహ ఆవిష్కరణ, లైబ్రరీ ఏర్పాటు, గుడి, బడుల నిర్మాణం, మద్యం, మత్తు మందుల నిషేధం, మంచినీటి ప్లాంట్ తదితరాలతో అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా సింగలూరును తీర్చిదిద్దుతున్నామన్నారు. సభానంతరం అతిథులను, గతంలో ఉపాధ్యాయులుగా సేవలందించిన శివశ్రీ, నిర్మలలను సత్కరించి, వృద్ధులకు దుప్పట్లు, సహకారాన్నిచ్చిన వారికి వస్త్రాలను ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు బండారు సరస్వతి పంపిణీ చేయగా, మత్తు మందుల నివారణ కరపత్రాలను డిఎస్పీ శ్రీకాంత్, ఎన్ఐ సత్యనారాయణ విడుదల చేసారు. కార్యక్రమంలో ప్రముఖులు చంద్రాల సర్పంచ్ కె అర్జునరావు, ఉప సర్పంచ్ నందం శ్రీనివాస్, లయన్ సింగంశెట్టి ఆదినారాయణ, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, చంద్రాల కాళీప్రసాద్,చాపరాల రాజా ఆర్కే, నవీన్ కుమార్, సోమరాజు, టీచర్లు రమాబాయి, ప్రత్యూష తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా ఖోఖో, బాడ్మింటన్ విజేత గుడ్లవల్లేరు-1



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలము శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలనందు శుక్రవారం ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటిలలో భాగం గా ఖో–ఖో మరియు బ్యాడ్మింటన్ పోటీలలో 17 సచివాలయాల జట్లు ఒకదానితో మరొకటి తలపడ్డాయి. గుడ్లవల్లేరు 1, గుడ్లవల్లేరు 2 సచివాలయాల జట్లు ఫైనల్ లో పోటీ పడగా గుడ్లవల్లేరు 1 సచివాలయం జట్టు గుడ్లవల్లేరు 2 సచివాలయం జట్టు పై ఖో–ఖో మరియు బ్యాడ్మింటన్ రెండు ఆటలలోను విజయం సాధించింది. ఈ కార్యక్రమము లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దారపు శ్రీనివాస్, మండల విస్తరణాధికారి వి.దిలీప్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ జె ఎల్ నరసింహారావు మరియు సిబ్బంది, గ్రామ సచివాలయ కార్యదర్శి సుధారాణి మరియు సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ పెద్దలు , పెద్ద సంఖ్య లో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసారు.























**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# తెరపైకి ఫిరాయింపుల చట్టం

ప్రజాపాలన ప్రతినిధి :మహారాష్ట్రలో పాలక, ప్రతిపక్ష శివసేన వర్గాల మధ్య పార్టీ ఫిరాయింపుల ఉదంతం ఇంత కాలానికి ఒడ్డుకి చేరుకొన్నది. శివసేన కోసం పోరాటం చేసిన ఉద్ధవ్ ఠాక్రేకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గమే నిజమైన శివసేన అని అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. అంతేకాదు. షిండే వర్గానికి చెందిన 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న ఉద్ధవ్ వర్గం వాదనను స్పీకర్ తోసిపుచ్చారు. షిండే వర్గానిదే నిజమైన శివసేన అని ఈసీ కూడా స్పష్టం చేసిందన్నారు స్పీకర్. మెజారిటీ వర్గం ఎమ్మెల్యేలు షిండే వైపే ఉన్నారన్నారు. 2018 నాటి నాయకత్వ నిర్మాణం శివసేన రాజ్యాంగానికి అనుగుణంగా లేదని తెలిపారు. '2018 నాయకత్వ నిర్మాణం శివసేన పక్షప్రముఖ్‌ను అత్యున్నత పదవిగా పేర్కొందన్నారు. అయితే, శివసేన రాజ్యాంగంలో అత్యున్నత పదవి శివసేన ప్రముఖ్ , రాష్ట్రీయ కార్యకారిణి అత్యున్నత అధికారిగా పేర్కొన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏక్‌నాథ్ షిండేను తొలగించే అధికారం ఉద్ధవ్ ఠాక్రేకు లేదన్నారు స్పీకర్ నార్వేకర్..స్పీకర్ రాహుల్ నర్వేకర్ దీనిపై ప్రకటించిన తీర్పు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు అనుకూలంగా ఉంటుందని, యథాతథ స్థితిని కాపాడుతుందనేది ఊహించని పరిణామం కాదు. ఒక ప్రభుత్వాన్ని కూలదోసి మరో దానికి ప్రాణం పోయడానికి ఎంఎల్‌ఎలు తాము ఎన్నికైన పార్టీని వదిలిపెట్టి కొత్త పార్టీలో చేరి ఫిరాయింపుకి పాల్పడినప్పుడు రాజ్యాంగం 10వ షెడ్యూలు కింద అటువంటి వారి శాసన సభ్యత్వాల రద్దును కోరుతూ దరఖాస్తులు పెట్టుకోడానికి అవకాశమున్నది. ఫిరాయింపులను నిరోధించి ప్రజల తీర్పును కాపాడడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం వచ్చిన ఈ చట్టం కింద ఇటువంటి దరఖాస్తులు దేశంలోని అనేక రాష్ట్రాల్లో దాఖలయ్యాయి. నిర్ణయాధికారం చేతిలో ఉన్న స్పీకర్‌లు నిష్పాక్షికతను కోల్పోయి పాలక పక్ష వ్యవస్థలో భాగం అయి పోడంతో వారు వీటిని అటకెక్కించడం మామూలు అయిపోయింది.మహారాష్ట్ర విషయంలో సుప్రీం కోర్టు పని కట్టుకొని వెంటపడడం, గడువు నిర్ణయించడంతో స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పలేదు. మహారాష్ట్ర అసెంబ్లీలో అపరిష్కృతంగా ఉన్న సభ్యత్వ రద్దు దరఖాస్తులపై నిర్ణయాన్ని నిరవధికంగా వాయిదా వేయడానికి వీలు లేదని గత ఏడాది సెప్టెంబర్‌లో హెచ్చరించిన సుప్రీం కోర్టు అందుకు గడువు కూడా విధించింది. ఫిరాయింపుల నిరోధక చట్టంలో స్పీకర్ ఇన్ని రోజుల్లో నిర్ణయం తీసుకోవాలనే స్పష్టత లేదు. సుప్రీం కోర్టు మొదటిసారిగా మహారాష్ట్ర శివసేన వర్గాల పిటిషన్లపై శ్రద్ధ చూపి స్పీకర్ నిర్ణయం తీసుకొనేలా చేయడం మంచి పరిణామం. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గమే అసలైన శివసేన పార్టీ అని స్పీకర్ రాహుల్ నర్వేకర్ తీర్పు చెప్పారు. ఆయనే పార్టీ నాయకుడని కూడా నిర్ధారించారు. ఇది ఉద్ధవ్ థాకరేకి అసాధారణమైన దెబ్బ. ఆది నుంచి శివసేన పార్టీకి అన్నీ అయి దానిపై సర్వాధికారాలు అనుభవిస్తూ వచ్చిన థాకరేలు ఇప్పుడు దాని మీద ఆధిపత్యాన్ని కోల్పోతున్నారు.అందుకే స్పీకర్ తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేస్తానని ఉద్ధవ్ ప్రకటించారు. పార్టీలో ప్రత్యర్థి వర్గాలు తలెత్తినప్పుడు ఉద్ధవ్ థాకరే వర్గం తరపు సునీల్ ప్రభు విప్ హోదాను కోల్పోయాడని, ముఖ్యమంత్రి వర్గంవాడైన భరత్ గోగా వాలేనే సాధికారిక విప్ అని కూడా స్పీకర్ స్పష్టం చేశారు. ఆ విధంగా పార్టీని చీల్చి అధికారాన్ని హరించిన ముఖ్యమంత్రి షిండేకి సర్వామోదాన్ని ప్రసాదించారు. తీర్పులో స్పీకర్ ఉపయోగించిన పదజాలమే సుప్రీం కోర్టులో ఉద్ధవ్ కేసుకు బలం చేకూరుస్తుందని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శరద్ పవార్ చేసిన వ్యాఖ్యానం గమనించదగినది. మహారాష్ట్రలో ఎదురులేని శక్తిగా ఉండిన థాకరేల శివసేన గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పీఠంపై పేచీ వచ్చి భారతీయ జనతా పార్టీతో తెగతెంపులు చేసుకోడం, కాంగ్రెస్, ఎన్‌సిపిల మద్దతుతో ఉద్ధవ్ థాకరే ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. బిజెపి చేపట్టిన ప్రతీకార రాజకీయాల్లో భాగంగా 2022 జూన్‌లో శివసేనలో ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో తిరుగుబాటు సంభవించింది. మెజారిటీ శివసేన శాసన సభ్యులను కూడగట్టి ఆ పార్టీలో ఆయన చీలిక తెచ్చారు. పర్యవసానంగా ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం కూలిపోయింది. మహావికాస్ అఘాది కూటమి అధికారాన్ని కోల్పోయింది. బిజెపి మద్దతుతో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం ఏర్పాటయింది. షిండే, థాకరే వర్గాలు రెండూ ఒకరి మీద ఒకరు శాసన సభ్యత్వాల రద్దు పిటిషన్‌లు వేసుకొన్నారు. 50 మంది సభ్యులు ఉండిన శివసేన చీలిన తర్వాత 40 మంది షిండే వర్గంలో చేరిపోయారు. ఎన్నికల సంఘం శివసేన పార్టీ గుర్తును షిండే వర్గానికి కట్టబెట్టగా పార్టీపై పూర్తి హక్కును స్పీకర్ నర్వేకర్ ఆ వర్గానికే ఇచ్చారు. రెండు వర్గాల్లోని ఏ ఒక్క ఎంఎల్‌ఎ సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయకపోడం విశేషం. అధికారం అండతో తమదే పైచేయి చేసుకోగలిగినప్పటికీ ప్రజా న్యాయస్థానంలో దెబ్బతినే ప్రమాదం లేకపోలేదనే స్పృహ ముఖ్యమంత్రి షిండే వర్గంలో లోపించలేదని పిస్తున్నది. ఈ పరిణామాలన్నీ ఉద్ధవ్ థాకరేకు జనంలో సానుభూతిని పెంచే అవకాశాలున్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు ఈ ఏడాది రెండో సగంలో జరగవలసి ఉన్నాయి. శివసేన వర్గాల సభ్యత్వ రద్దు పిటిషన్లపై ఈ నెల 10 తేదీ లోగా నిర్ణయం తీసుకోవాలని గడువు విధించిన సుప్రీం కోర్టు ఫిరాయింపుల నిరోధ చట్టం అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేసింది. ఇది స్పీకర్లందరికీ శిరోధార్యం కావాలి. మహారాష్ట్రలోనే ఎన్‌సిపిలో చీలిక తెచ్చి ఉపముఖ్యమంత్రి అయిన అజిత్ పవార్ వర్గానికి చెందిన శాసన సభ్యుల సభ్యత్వ రద్దు పిటిషన్లపైనా త్వరగా నిర్ణయం తీసుకోవలసిందిగా స్పీకర్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఫిరాయింపుల నిరోధక చట్టంలో మార్పులు తెచ్చి స్పీకర్లకు నిర్ణీత గడువు పెట్టడమో, నిర్ణయాధికారాన్ని వారి నుంచి తొలగించడమో.

## శ్రీశైలంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం




శ్రీశైలం ప్రజాపాలన ప్రతినిధి : నంద్యాల జిల్లా శ్రీశైలం మహాక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలన్ని పురస్కరించుకొని శుక్రవారం మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. పంచాహ్నిక దీక్షతో 7 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 18న ముగుస్తాయని ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి మల్లికార్జునస్వామికి ఏటా రెండు సార్లు అనగా సంక్రాంతికి,శివరాత్రికి దేవస్థానం బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సంక్రాంతి బ్రహ్మోత్సవాలలోభాగంగా శుక్రవారం ఉదయం 8.30 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశంతో సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారుఏ. బ్రహ్మోత్సవాల భాగంగానే శ్రీస్వామి అమ్మవార్లకు ప్రతిరోజు విశేష పూజలునిర్వహించనున్నారు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రెండోరోజు నుంచి అనగా ఈనెల 13 నుండి శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రతిరోజు సాయంత్రం విశేషపూజలు,వాహనసేవలు నిర్వహిస్తారు. ఈనెల 15 వ తేదీ మకర సంక్రాంతిపురస్కరించుకొని శ్రీస్వామి అమ్మవారికి బ్రహ్మోత్సవ కళ్యాణం అలాగే మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు భాగంగా చిన్న పిల్లలకు భోగి పండ్లు,మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తునట్లు ఈవో పెద్దిరాజుతెలిపారు.శుక్రవారం నుంచి 18 వరకు ప్రత్యక్ష,పరోక్ష సేవలైన రుద్రహోమం,చండీ హోమం,మృత్యుం జయహోమం,సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం,శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం, ఏకాంత సేవలు తాత్కాలిక నిలుపుదలచేస్తామని ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు.

# జనసేన గూటికి ముద్రగడ...

కాకినాడ, జనవరి 12, ప్రజాపాలన ప్రతినిధి : కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం రాజకీయాల్లోకి పున:ప్రవేశం చేయబోతున్నారా..? ఆయన కానీ ఆయన కుమారుడు గిరిరావు కానీ ఇంతకీ ఏ పార్టీ నుంచి ముందుకు రానున్నారు..? మొన్నటి వరకు వైసీపీ నాయకుల మంతనాలు.. ఇప్పుడు తాజాగా టీడీపీ, జనసేన పార్టీల్లో ఉన్న కాపు నాయకులు వరుసగా ముద్రగడను కలవడం ముద్రగడ రాజకీయ రంగప్రవేశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ముద్రగడ మాత్రం తన మౌనం వీడడం లేదు. ఆయన అసలు రాజకీయ పరిస్థితులపై మాట కూడా మాట్లాడడం లేదు. నూతన సంవత్సరం సందర్భంగా ముద్రగడ పద్మనాభం కుమారుడు మాత్రం నాన్న ఆదేశిస్తూ పోటీకి సిద్ధం అంటూ ప్రకటించారు. అంతేకాదు గత కొన్నేళ్లుగా రాజకీయ నాయకులకు దూరంగా ఉన్న ముద్రగడ కుటుంబం జనవరి ఒకటో తేదీన ముద్రగడ పద్మనాభం తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన ఇంటికి వచ్చిన వారందరికీ అందుబాటులో ఉండి అందరినీ కలవడం ముద్రగడ పద్మనాభం రాజకీయ పున:ప్రవేశం కచ్చితమే అంటున్నారు. ముద్రగడ పద్మనాభం కుటుంబం జనసేన పార్టీలోకి రావాలంటూ జనసేనకు చెందిన కాపు ముఖ్య నాయకులు ముద్రగడ పద్మనాభంను కలిసి కోరినట్లు తెలుస్తోంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాసిన లేఖను



ముద్రగడకు అందించారు. బలిశెట్టి శ్రీనివాస్‌తోపాటు పలువురు జనసేన నాయకులు వచ్చి ముద్రగడను పార్టీలోకి ఆహ్వానించారు. అంతేకాకుండా త్వరలోనే జనసేన అధినేత పవన్ కల్యాన్ కిర్లంపూడి వచ్చి ముద్రగడను కలుస్తానని చెప్పారని జనసేన నాయకులు చెబుతున్నారు.గత రెండు నెలలుగా ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరుతున్నారంటూ విపరీతంగా ప్రచారం జరిగింది. ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జ్ ఎంపీ మిథున్ రెడ్డి ముద్రగడను కలిసి చర్చలు జరిపారు కూడా.. త్వరలోనే ముద్రగడ పద్మనాభం వైసీపీలో వస్తున్నారని, ఆయన్ను కానీ ఆయన కుమారుడిని కానీ పితాపురం నియోజకవర్గం నుంచి బరిలో నిలుపుతారని జోరుగా ప్రచారం కూడా జరిగింది. అయితే అనూహ్యంగా పితాపురం నియోజకవర్గ ఇంచార్జ్‌గా కాకినాడ ఎంపీ వంగా గీతను ప్రకటించింది వైసీపీ అధిష్ఠానం. ఈ క్రమంలోనే మళ్లీ కాకినాడ ఎంపీగా ముద్రగడను రంగంలోకి దింపుతారని మరో రకం ప్రచారం ఊపందుకుంది. కానీ అటు వైసీపీ నుంచి కానీ, ఇటు ముద్రగడ నుంచి కానీ ఎటువంటి ప్రకటన వెలువడలేదు. తాజాగా జనసేన నాయకులు ముద్రగడను కలవడం, అదే విధంగా జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత జ్యోతుల నెహ్రూ కూడా ముద్రగడ పద్మనాభంను కలవడం అసలు ఆయన ఏ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారన్నది అర్థం కాని పరిస్థితి ఉంది. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు మాత్రం నాన్నగారు ఏం ఆదేశిస్తే ఆ ప్రకారమే ముందుకు వెళ్తామని చెబుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆయన అధికారంలో ఉండగా కాపులను పోలీసులతో అణిచి వేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అంతేకాకుండా ఉద్యమాన్ని భుజాన ఎత్తుకుని కాపుల అభ్యున్నతి కోసం ప్రయత్నిస్తున్న తనను అనేక విధాలుగా వేధించారని, కాపు ఓటు బ్యాంకుతో గద్దెనెక్కి ఆతరువాత కాపులను మర్చిపోయారని ఆయన సంధించిన లేఖలో పలు అంశాలను సూటిగా ప్రశ్నించారు. ప్రతి సందర్భంలోనూ ఆయన తన లేఖల ద్వారా చంద్రబాబును ప్రశ్నించారు. అదేవిధంగా ఒకదశలో చంద్రబాబు కాపులను నమ్మించి మోసం చేశారని విమర్శించారు.అదేవిధంగా పవన్ కల్యాణ్ వారాహి యాత్ర సందర్భంగా కాకినాడ బహిరంగ సభలో పరోక్షంగా ఓ పెద్దాయన అంటూ చేసిన విమర్శలపైనా అంతే ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ కాపులను నమ్మించి వంచన చేసిన చంద్రబాబుతో అంటకాగుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కాపులకు జగన్ ప్రభుత్వం అండగా నిలవాలని ముఖ్యమంత్రి జగన్‌కు బహిరంగ లేఖ ద్వారా సూచించారు. ఈనేపథ్యంలోనే ఒక దశలో ముద్రగడ వైసీపీకు అనుకూలంగా ఉన్నారన్న చర్చ జరిగింది. ఇంతకీ ముద్రగడ ఏపార్టీలో చేరతారు అన్న సందిగ్ధత కొనసాగుతుండగా ఆయన మౌనం వీడి ముందుకు.

## సంక్రాంతికి టీడీపీ.. ఫస్ట్ జాబితా

గుంటూరు, జనవరి 12, ప్రజాపాలన ప్రతినిధి :తెలుగుదేశం పార్టీ తన తొలి జాబితాను విడుదల చేయనుంది. 20 నుంచి 25 మంది అభ్యర్థులతో సంక్రాంతి నాటికి ఓ జాబితాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఎటువంటి వివాదాలు లేని, జనసేన కోరుకోని నియోజకవర్గాలను మాత్రమే ఎంపిక చేసి అభ్యర్థులను ప్రకటిస్తారని సమాచారం. కుప్పం నుంచి చంద్రబాబు, టెక్కలి నుంచి అచ్చెనాయుడు, మంగళగిరి నుంచి లోకేష్ వంటి పేర్లు తొలి జాబితాలో కనిపించనున్నాయి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాలకు సంబంధించి అభ్యర్థులు ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.టిడిపి అంతర్గతంగా కసరత్తు పూర్తయిన తర్వాత కొన్ని నియోజకవర్గాలపై పార్టీ అభిప్రాయ సేకరణ జరుపుతోంది. ఐవిఆర్‌ఎస్ విధానంలో ఆయా నియోజకవర్గాల్లో ఫోన్ ద్వారా సర్వే చేస్తున్నారు. పార్టీ సభ్యులతో ఒక సర్వే, సాధారణ ప్రజలతో మరో సర్వే చేస్తున్నారు. క్షేత్రస్థాయి సర్వే కూడా చేయిస్తున్నారు. పండుగకు ముందు.. లేదా తర్వాత జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. జనసేనతో సీట్ల సర్దుబాటు, షెడ్యూల్ విడుదలైన తర్వాత ఫిబ్రవరిలో మళ్లీ జాబితాలు వెలువడతాయని సమాచారం. ప్రస్తుతం చంద్రబాబు ' రా కదలిరా ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. 22 పార్లమెంటు నియోజకవర్గంలోని 22 అసెంబ్లీ స్థానాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థుల విషయంలో చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు పంపుతున్నారు.ఇప్పటివరకు ఆరు సభలు జరిగాయి. కనిగిరి కి ఉగ్ర నరసింహారెడ్డి, తిరువూరుకు శ్యావలా దేవదత్, అచంటకు పితాని సత్యనారాయణ, ఆళ్లగడ్డకు భూమా అఖిలప్రియ, బొబ్బిలికి బేబీ నాయన, తునికి యనమల దివ్య ఇన్చార్జిలుగా ఉన్నారు. వీరందరూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని చంద్రబాబు సంకేతాలు పంపారు. మిగతా 16 చోట్ల కూడా చంద్రబాబు సభలు నిర్వహించనున్నారు. అక్కడ ఇన్చార్జిలుగా ఉన్నవారు దాదాపు అభ్యర్థులేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎక్కడ అభ్యర్థుల ఖరారు దాదాపు కొలిక్కి వచ్చిందో.. అక్కడ సభలు నిర్వహణకు సంబంధించి ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది.రాబోయే రోజుల్లో చంద్రబాబు చాలా నియోజకవర్గాల్లో రా కదలిరా కార్యక్రమంలో పాల్గొనున్నారు. గుడివాడకు వెనిగళ్ళ రామ్మోహన్, గంగాధర నెల్లూరుకు డాక్టర్ థామస్, కమలాపురం నియోజకవర్గానికి పుత్తా నరసింహారెడ్డి, అరకు దున్నుదొర, మండపేటకు వేగుళ్ల జోగేశ్వరరావు, పీలేరుకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఉరవకొండకు పయ్యావుల కేశవ్, కోవూరుకు పోలంరెడ్డి దినేష్ రెడ్డి, పత్తికొండకు కెఇ శ్యాంబాబు, గోపాలపురం నియోజకవర్గానికి మద్దిపాటి వెంకటరాజు, పొన్నూరుకు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మాడుగులకు పివిజి కుమార్, టెక్కలికి అచ్చెన్నాయుడు, ఉంగటూరుకు గన్ని వీరాంజనేయులు, చీరాలకు కొండయ్య యాదవ్ ఇన్చార్జులు గా ఉన్నారు. ఈ నియోజకవర్గాల్లోనే చంద్రబాబు రా కదలిరా సభలు జరగనున్నాయి. వీరంతా దాదాపు అభ్యర్థులేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీరి పేర్లతోనే తొలి జాబితా టిడిపి విడుదల చేస్తుందని ప్రచారం జరుగుతోంది..

## గురజాల ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా.. ప్రజలు సహకరించండి

### ఆత్మీయ సమావేశంలో కోయ రామారావు వెల్లడి



గురజాల... జనవరి12...ప్రజాపాలన... ప్రతినిధి :స్థానిక పల్నాడు కన్వెన్షన్ హాల్ నందు గురజాల నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను ప్రజలు అందరూ సహకరించాలని బీసీ వర్గానికి చెందిన చర్లగుడిపాడు వాసి కోయా రామారావు పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో వెల్లడించారు రామారావు మాట్లాడుతూ తమ ప్రాంతంపై అభిమానం మరియు నాకు రాజకీయం ఆసక్తిగా ఉందని నేను గెలిచిన తొమ్మిది రోజుల్లో మీడియా మిత్రులకు పేద కుటుంబాలకు నా సొంత నిధులతో స్థలం కేటాయించి ఇల్లు నిర్మాణం చేస్తామని మరియు గురజాల నియోజకవర్గం లో ఉన్న సమస్యలు ఇంటింటికి వెళ్లి తెలుసుకొని సమస్యను పరిష్కరిస్తానని వెల్లడించారు. నేను కొన్నేళ్లగా ఫోర్త్ పిల్లర్ పాత్రికేయుడుగా పనిచేశానని బడుగు బలహీన వర్గాలకు వారిపై పట్టించుకోని ప్రభుత్వాలు పనితీరు మనం చూస్తూనే ఉన్నాం. సేవా దృక్పథంతో నేను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో గురజాల దాచేపల్లి మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం మండలం లో ఆర్థిక సహాయం అందించిన జనసేన పార్టీ



ప్రజా పాలన ప్రతినిధి కొండాపురం మండలం: పశు గ్రాసం కాల్చడం చాలా దుర్మార్గపు చర్య అని జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్స్ అల్లం సూర్య నారాయణ, నల్లం శెట్టి నాగార్జున , జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ లిడేరంగుల జగదీష్‌లి మాట్లాడుతూ. గురువారం సాయంత్రం కొండాపురం మండలంలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామానికి చెందిన కోమనూతల నరసింహ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లిడేరంగుల జగదీష్‌లి మాట్లాడుతూ నరసింహా కుటుంబానికి చెందిన గడ్డివాములను అన్యాయంగా కొందరు వ్యక్తులు కాల్చి వేయడం జరిగిందన్నారు. ఇలా జరగడం ఇది రెండో సారి అన్నారు. అన్యాయనికి పాల్పడిన వ్యక్తులకు కఠినంగా శిక్షించాలన్నారు. నరసింహా కటుంబానికి జనసేన పార్టీ నుండి ఆర్థిక సహాయం అందించి జనసేన పార్టీ అధికారంలోకి రాగానే ఇంకా మీకు అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించేందుకు మేము ఇక్కడికి వచ్చామన్నారు. గ్రామంలోని ఒక జన సైనికుడికే బయపడుతున్నారంటే నియోజకవర్గంలో ఓటమిని మీరు అంగీకరిస్తున్నట్లే అన్నారు. ఆస్తి,ప్రాణ నష్టానికి మేము వ్యతిరేకులమన్నారు. పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా ఎంక్వైరీ చేయాలన్నారు. పశువుల మేతను తగలబెట్టిన వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి లేదా తగలబెట్టిన గడ్డి వాములను యధావిధిగా నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికులు శివ కుమార్ ,ముద్దనూరు నాయకులు అరిగెలా కిరణ్ రాయల్, లక్ష్మి నారాయణ, మైలవరం మండల నాయకులు టి. హరినాథ్ రెడ్డి, షైక్ మహబూబ్ బాషా, జమ్మలమడుగు మండల నాయకులు ఆవుల వినయ్ కుమార్, సాయి స్వరూప్ జనసైనికులు పిట్టి విజయరాజు, బిర్రు జాషువా, పొన్నాతోట రాహుల్ బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ...రగడ...

విజయవాడ, జనవరి 12,: ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జమిలీ ఎన్నికలు జరగనున్నాయి. అదే సమయంలో రాజ్యసభ ఎన్నికలు కూడా ఉన్నాయి. ఏప్రిల్ 2 నాటికి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ మూడు స్థానాల ఎన్నికలు మార్చ్‌లోనే జరగను న్నాయి. ప్రస్తుతం ఉన్న బలం ప్రకారం చూస్తే వైసీపీకే మూడు రాజ్యసభ స్థనాలు దక్కుతాయి. ఈ మూడు స్థానాలకు సీఎం జగన్ అభ్యర్థుల్ని కూడా ఖరారు చేశారు. కానీ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఖ్యాబలం ఉండి కూడా ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. టిక్కెట్ల కసరత్తులో భాగంగా భారీగా మార్పులు చేర్పు లతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇద్దరు ఇప్పటికే రాజీనామా చేశారు. మరికొందరు అదే బాటలో ఉన్నారు. ఈ క్రమంలో ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాల్ని వైసీపీ గెల్చుకోగలదా అనేది సందేహంగానే మిగిలింది. ఏపీలో ఇప్పుడు సీఎం రమేశ్, కనకమేడల రవీంద్ర కుమార్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ మూడు స్థానాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురిని ఖరారు చేసింది. పాయకరావు పేట ఎమ్మెల్యేగా ఉన్న ఎస్సీ సామాజికవ



ర్గానికి చెందిన గొల్ల బాబూరావు, బలిజ సామాజి కవర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే జం గాలపల్లి శ్రీనివాసులు, వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్ ఛార్జిగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి పేర్లను దాదాపుగా ఖరారు చేశారు. మూడు స్థానాల్ని దక్కించుకోవడం వైసీపీకు చాలా అవసరం. సాధారణ పరిస్థితుల్లో అయితే వైసీపీకు ఉన్న సం ఖ్యాబలంతో మూడు రాజ్యసభ స్థానాల్ని గెల్చుకోవడం కష్టమేం కాదు. ఇటీవల టీడీపీ గోడ దూకిన నలు గురు జంప్ జిలానీలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను వైసీపీ అధిష్టానం కోరిన కొన్ని గంటల్లోనూ వైసీపీ శిబిరంలో రెస్టు తీసుకొంటున్న నలుగురు తమ పార్టీ ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని టీడీపీ ఫిర్యాదు చేయాలని నిర్ణియంచుకుంది. ఈ మేరకు సభాపతికి ఫిర్యాదు చేయాలని టీడీపీ నిర్ణయించింది. వైసీపీ గోడ దూకిన టీడీపీ కోటలో చేరిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి,ఉండవల్లి శ్రీదేవిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కి వైసీపీ ఫిర్యాదు చేయగా.. ఇక టీడీపీ గుమ్మం దాటి వైసీపీ ఇంట్లో కాపురం పెట్టిన కరణం బలరామ కృష్ణ మూర్తి, వల్లభనేని వంశీ మోహన్, మద్దాల గిరి, వాసుపల్లి గణేష్ కుమార్ పై వేటు వేయాలని టీడీపీ కోరుతోంది. జనసేన ఎమ్మెల్యే రపైనా అనర్హతా వేటుకు సిఫారసు చేయనున్నారు. నాలుగేళ్ల కిందటే ఐదుగురూ టీడీపీ నుంచి వైసీపీ వైపుగా నడచారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి వైసీపీ ఎమ్మెల్యేలు ఓటు వేశారు . అందుకే ఆ నలుగురు ఎమ్మెల్యేల మీద వైసీపీ అనర్హత వేటు కోరుతోంది.ఈ నలుగురు కూడా గత ఏడాది మార్చినే విప్ ను ఉల్లంఘించారు. కానీ మరో నెలలో ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్న సమయంలో అనర్హతా వేటుక ?సిఫారసు చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎత్తులు పై ఎత్తులతో ఈ అనర్హత వేటు అంశాన్ని తెరమీదకు తెచ్చారు. ఇందులో మరో మతలబు ఉంది. వైసీపీ నలుగురి ఎమ్మెల్యేల మీద అనర్హత వేటు వేస్తే రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసినా ఆ నంబర్ తగ్గుతుంది. ఈ విషయాన్ని గ్రహించిన టీడీపీ కూడా తమ ఎమ్మెల్యేలపైనా ఈ ఫిర్యాదు చేసి.. అధికార పార్టీకి నాలుగు ఓట్లు తగ్గించాలనే ఈ వ్యూహాన్ని అమలు చేశారని అనుకోవచ్చు. నిజానికి ఒక్క స్థానం నుంచి పోటీ చేసినా టీడీపీకి తమకు ఉన్నంత మంది ఎమ్మెల్యేల మద్దతు బయట నుంచి కావాలి.

అయినా సరే ఓ స్థానం నుంచి టీడీపీ పోటీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంత మంది ఎమ్మెల్యేలు జగన్ రెడ్డికి గుడ్ బై చెప్పి తమ దారి తాము చూసుకుంటారో అంచనా వేయడం కష్టంగా మారింది. ఇప్పటికే పది మంది గుడ్ బై చెప్పేసిననట్లుగా చెబుతున్నారు. వారు వేరే వారికి ఓట ేస్తారా? ఓటింగ్ కు హాజరు కారా అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. చాలా మంది అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వం మళ్లీ రాదని ఎక్కువ మంది నమ్ముతూం డటంతో? టీడీపీతో టచ్ లోకి వెళ్లిపోతున్నారన్న ప్రచారం జరు గుతోంది. వైసీపీలో చేరిన నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఓ జనసేన ఎమ్మెల్యేపై కూడా అనర్హతా వేటు వేయాలని స్పీకర్‌కు టీడీపీ, జన సేనలు ఫిర్యాదు చేయను న్నాయి. ఈ నలుగురిపై వేటు వేసి.. ఆ ఐదు గురని వదిలిస్తే.. స్పీకర్ తీరుపై విమర్శలొస్తాయి. అయితే అనర్హతా వేటు వేసినా వేయక పోయినా.. ప్ర స్తుత పరిస్థితుల్లో టీడీపీ గెల వాల ంటే.. వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ కీలకం. ఆ క్రాస్ ఓటింగ్ ను ఆప లేకపోతే..

## ఎన్నికలకు టీచర్లే...



విజయవాడ, జనవరి 12,ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో వచ్చే ఎన్నికల కోసం ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకునే ప్రక్రియను కూడా ఎన్నికల సంఘం ప్రారంభించింది. సీఈవో ఆదేశాలతో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు ఇప్పటికే డీఈవోలు సేకరిస్తున్నారు. ఎన్నికల విధులకు సచివాలయ సిబ్బంది సరిపోరని నిన్న సీఈసీ భేటీలో ప్రస్తావన వచ్చింది. దంతో సీఈసీ సూచనలతో జిల్లాల ఎన్నికల అధికారులకు సీఈవో ఆదేశాలు ఇచ్చారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలివ్వాలని డీఈవోలకు ఆదేశించారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా టీచర్లను ఈసీ నియమించనుంది.టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకోవద్దని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. వారిలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రహించిన ప్రభుత్వం ఎన్నికల్లో వారు పని చేస్తే తమకు నష్టం ఉంటుందనే భావనతో వారిని దూరంగా ఉంచిందని ఆరోపణలు వచ్చాయి. ఏపీ ఉచిత, నిర్బంధ విద్య (విద్యా హక్కు చట్టం) నియమాలు-2010కి సవరణ చేసి.. వారికి బోధనేతర పనులను అప్పగించవద్దని, విద్యకు సంబంధించిన కార్యకలాపాలకే పరిమితం చేయాలని నిబంధనలు మార్చింది. కేంద్రం తీసుకొచ్చిన విద్యా హక్కు చట్టం-2009లోని సెక్షన్ 27 ప్రకారం జనాభా గణన, విపత్తు సహాయ విధులు, స్థానిక సంస్థలు, రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన విధులు మినహా విద్యేతర పనులకు వారిని వినియోగించకూడదు. అయితే సెక్షన్-27లోని నిబంధనలకు అనుగుణంగా బోధనేతర పనులు అప్పగించకూడదనే అంశాన్ని బలోపేతం చేసేందుకు సవరణలు తీసుకొచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. టీచర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టి.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని వినియోగించేందుకు ఈ సవరణ తీసుకొచ్చారనే విమర్శలు వెల్లువెత్తాయి.

# కడప నుంచి షర్మిళ..!



కడప, జనవరి 12, ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న అన్ని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై పక్కాగా ప్రణాళికలతో ముందుకెళ్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకే కాకుండా లోక్‌సభ ఎన్నికల కోసం ఆయా పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన షర్మిల తాను పోటీ చేసే స్థానంపై తర్జన భర్జన పడుతున్నారు. అసెంబ్లీకి వెళ్లాలా.. లేక పార్లమెంటుకు వెళ్లాలా అన్న సందిగ్ధంలో ఉన్నారు. అయితే ఆమె సన్నిహితుల సమాచారం మేరకు వైఎస్ షర్మిల కడప పార్లమెంటు సెగ్మెంట్ నుంచి బరిలో ఉండనున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ సిట్టింగ్ ఎంపీగా వైసీపీ నుంచి అవినాష్‌రెడ్డి మరో సారి పోటీకి సిద్ధంగా ఉన్నారు. బలాబలాల పరంగా ఆ పార్లమెంటు పరిధిలో వైసీపీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. దీంతో కాంగ్రెస్ అక్కడ బలమైన ప్రత్యర్థిని బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు చేస్తోంది.వైఎస్ఆర్ వారుసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన షర్మిలను కడప నుంచి బరిలోకి దింపితే అవినాష్ రెడ్డికి ధీటుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో అసలు షర్మిల ఎక్కడి నుంచి బరిలోకి దిగుతారు, ఎన్నికలు దగ్గర పడిన వేళ ప్రజల్లోకి వెళ్లారా.. అన్నది సస్పెన్స్‌గా మారింది. ఇప్పటికే తన తండ్రి హత్యపై ఉన్న అనుమానాలతో అవినాష్ రెడ్డిపై కోపంతో రగిలిపోతున్న వివేకానంద రెడ్డి కూతురు సునీత కూడా కాంగ్రెస్ నేతలతో షర్మిలను కడప నుంచే పోటీలో ఉంచాలని సూచించినట్లుగా తెలుస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో షర్మిల కూడా అక్కడి నుంచి పోటీ చేయాలని, అందుకు అనుగుణంగా కడప నేతలతో మంతనాలు కొనసాగిస్తున్నారని సమాచారం. డప పార్లమెంట్ స్థానం వైఎస్ ఫ్యామిలీకి కంచుకోట. గతంలో వైఎస్ఆర్, వైఎస్ వివేకనంద రెడ్డి, జగన్ , అవినాష్ రెడ్డి... ఇలా వైఎస్ కుటుంబ సభ్యులు కడప పార్లమెంట్ స్థానానికి ప్రతినిధ్యం వహించారు. వైఎస్ అవినాష్ రెడ్డి ప్రస్తుతం కడపగా ఎంపీగా ఉన్నారు. ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని జగన్ చూస్తున్నారు. అవినాష్ రెడ్డిని జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయిస్తారని సమాచారం. కడప ఎంపీగా కుటుంబ సభ్యుడైనా డాక్టర్ అభిషేక్ రెడ్డిని బరిలోకి దిగుతారనే ప్రచారం జరుగుతుంది. 2019 ఎన్నికల సమయంలోనూ అభిషేక్ రెడ్డి పేరు రాజకీయంగా తెర మీదకు వచ్చింది. కాని ఆ ఎన్నికల్లో అవినాష్ రెడ్డి వైపే జగన్ మొగ్గు చూపారు. ప్రస్తుతం అభిషేక్ రెడ్డి సింహాద్రిపురం, లింగాల మండలాల వైసీపీ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. దీంతో అభిషేక్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో కడప ఎంపీగా పోటీ చేయడం ఖాయమని అందరూ అనుకున్నారు. కాని షర్మిల కడప ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దిగితే.. జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తికరంగా మారింది. రాజకీయాల్లో సెంటిమెంట్‌కు తావు లేదనే విషయం జగన్‌కు బాగా తెలుసు. షర్మిలను ధీటుగా ఎదుర్కొనకపోతే అది మొదటికే మోసం వస్తుందని.. అందుకే బలమైన అభ్యర్థిని ఆమెపై దించుతారని టాక్ అధికార పార్టీలో నడస్తోంది. నిజంగానే షర్మిల కడప బరిలో ఉంటే ఆమెపై వైఎస్ భారతిని సైతం పోటీకి దించడానికి జగన్ సిద్ధంగా ఉన్నారని సమాచారం. లేకుంటే అంతకుమించి వ్యూహాన్ని అమలు చేస్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. షర్మిల అడుగులు బట్టి జగన్ వ్యూహాలు ఉంటాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. మరి షర్మిలపై జగన్ ఎలాంటి రాజకీయ వ్యూహాలను అమలు చేస్తారో చూడాల్సి ఉంది.ది ఏమైనా.. కడప ఎంపీ బరిలో ఎవరెవరో నిలుస్తారో.. నిలిచి గెలుస్తారో మరికొన్ని నెలలు ఆగాల్సిందే.

# రాజోలు లో రాజసం ఎవరిది...

కాకినాడ, జనవరి 12, ప్రజాపాలన ప్రతినిధి : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో ఒకటైన రాజోలు నియోజకవర్గం 2019 ఎన్నికల ఫలితాల్లో వార్తల్లో నిలిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసిన జనసేన పార్టీ రాష్ట్రంలో గెలిచిన ఏకైక నియోజకవర్గం రాజోలు.. పార్టీ అధినేత సైతం రెండు చోట్ల పోటీచేసి ఓటమి పాలైన పరిస్థితి ఉండగా నూతన ంగా ఏర్పడ్డ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో మాత్రం ఆ పార్టీ విజయకేతనం ఎగుంవేసింది.గెలిచిన ఏడాది కాలంలోనే వైసీపీ వైపు వెళ్లిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఈసారి వైసీపీ నుంచి బరిలోకి దిగుతారని అంతా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ ఇంచార్జ్‌ల జాబితా విడుదల చేసిన వైసీపీ అధిష్టానం రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్‌ను ఇంకా నియమించలేదు.జనసేన పార్టీ గెలిచినా ఆపార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యే పార్టీలో లేకపోవడంతో ఈసారి మళ్లీ పార్టీ జెండా ఎగరేలాయని కసిగా పనిచేయాలని సన్నద్ధమవుతున్నారు జనసైనికులు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జనసేనకు సరైన నాయకుడు అక్కడ లేకపోవడం పెద్ద మైనస్‌గా చెప్పుకుంటున్నారు. అయితే రాపాక కుటుంబానికి చెందిన చింతలపూడి సర్పంచ్ డాక్టర్ రాపాక రమేష్ జనసేన పార్టీ కోసం పనిచేయడం,, వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చేసిన బంతు రాజేశ్వరరావు జనసేన టిక్కెట్టు




కోసం తీవ్ర ప్రయత్నాలు చేసున్నారు.2019 ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసిన గెలిచిన రాపాక వరప్రసాదరావు వైపీపీ గూటికి చేరారు. రాష్ట్రంలో జనసేన తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే స్థానం కావడంతో దీనికి స్థానిక జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈనేపథ్యంలనే రాబోయే ఎన్నికల్లో ఏది ఏమైనా జనసేన పార్టీను గెలిపిం చుకోవాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాయి. అయితే జనసేన పార్టీ విజయం వెనుక జనసేన ఓటు బ్యాంకు తోపాటు రాపాకకున్న ఓటు బ్యాంకు కారణమని, అంతేకానీ కేవలం జనసేనతోనే విజయం లభించలేదని చెబుతున్నారు. మొదటి దశ వారాహి యాత్ర సందర్భంగా మలికిపురంలో నిర్వహించిన బహిరంగ సభ రాజోలు జనసేన కేడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ చీకట్లో చిరుదీపంలా రాజోలు విజయం కనిపించిందని, ఇంతటి విజయాన్ని అందించిన రాజోలు నియోజకవర్గ ప్రజలకు తానెప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. రాజోలు నియోజకవర్గంలో టీడీపీ తరపున నియోజకవర్గ ఇంచార్జ్‌గా సీనియర్ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు వ్యవహరిస్తున్నారు. 2014 ఎన్నికల్లో రాజోలు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన సూర్యా రావు పార్టీకి మరింత బలాన్ని పెంచారు. ప్రస్తుతం రాజోలులో టీడీపీ కూడా మంచి పట్టున్న పరిస్థితే కనిపిస్తోంది. అయితే జనసేన, టీడీపీ పొత్తులో ఏ పార్టీ ఇక్కడి నుంచి పోటీచేస్తుందన్నది ఇంత వరకు క్లారిటీ లేకపోగా వారాహి యాత్ర టైంలో పవన కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఇక్కడి నుంచి జనసేన మాత్రమే పోటీ చేస్తుందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.రాజోలు ని యోజకవర్గం అనగానే విభిన్న తీర్పులు ఇచ్చే నియోజకవర్గంగా పేరుంది. 2004 వరకు జనరల్ స్థానంగా ఉన్న రాజోలు నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఎస్సీ రిజర్వుడుగా మారింది. 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున సీనియర్ కాంగ్రెస్ నేత అల్లూరి కృష్ణంరాజు ఎమ్మెల్యేగా ఒకసారి ప్రాతినిధ్యం వహించారు. రిజర్వుడు స్థానం అయ్యాక 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా రాపాక వరప్రసాదరావు ఎన్నికయ్యారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున గొల్లపల్లి సూర్యారావు, వైసీపీ తరపున బంతు రాజేశ్వరరావు తలపడ్డారు. ఈ ఎన్నికల్లో 4683 ఓట్లు మెజార్టీతో గొల్లపల్లి సూర్యారావు గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున మళ్లీ బంతు రాజేశ్వరరావుకే అవకాశం ఇవ్వగా తొలిసారి జనసేన తరపున మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు 1,167 ఓట్లు పైచేయి సాధించి గెలుపొందారు. ఈసారి సీన్ రివర్స్‌లో కనిపిస్తుంది.. జనసేన తరపున బంతు రాజేశ్వరరావు పోటీలో దిగే అవకాశాలుండగా వైసీపీ అభ్యర్థిగా రాపాక వరప్రసాదరావు.

## శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో ఏడు అడుగుల నాగుపాము కలకలం



శ్రీశైలం ప్రజాపాలన ప్రతినిది: నంద్యాల జిల్లా శ్రీశైలం ఆలయం ప్రాంగణంలో భారీగా ఉన్న ఏడు అడుగుల నాగు పాము కొంతసేపు భక్తులను ఆచ్చర్యానికి గురి చేసింది అమావాస్య పైగా రేపు మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతోభారీ పోడవుగల నాగుపాము ఆలయ ప్రాంగణంలోని శ్రీస్వామివారి గర్భాలయ పై భాగంలో శ్రీస్వామి అమ్మవారి కళ్యాణ మండంపలో నిత్యం భక్తులు తిరిగే ప్రదేశంలో భక్తులకు పాము కనపడింది పామును చూసిన భక్తులు స్వయాన దేవతలను చూసినట్లు భక్తి పర్వశంతో ఆచ్చర్యానికి లోనయ్యారు అలర్టైన ఆలయ సిబ్బంది స్నేక్ క్యాచర్ కాళీ చరణ్ కు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న స్నేక్ క్యాచ్చర్ బొక్కలోదూరిన పామును చాకచక్యంగా పట్టుకుని బయటకు తీసుకెళ్లారు దీనితో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు రేపటి నుండి మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు సమీస్తున్న సమయంలో నాగుపాము భక్తులకు కనపడటం భక్తులుభక్తి భావంతో దర్శించుకోవడం ఆనందానికి గురయ్యారు అయితే ఇంత పెద్ద దేవాలయానికి అత్యవసర పరిస్థితుల్లో పాములను పట్టుకునేందుకు దేవస్థానం తరుపున స్నేక్ క్యాచర్ లేకపోవడం విశేషం...

# ఏపీలో వంద ప్లస్ 1,174

నెల్లూరు, జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి : నేటి పరిస్థితుల్లో వందేళ్లు జీవించడమంటే సామాన్య విషయం కాదు. నేటి జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పెరిగిన నాగరికత వంటి కారణాలతో ఎనభై ఏళ్లకే ఎక్కువ మంది తనువులు చాలిస్తున్నారు. కల్తీ ఆహారం కూడా ప్రాణాలను త్వరగా తీసుకెళుతుంది. పాలు కల్తీ.. ధాన్యం కల్తీ...పప్పులు.. ఉప్పులు.. కూరగాయలు.. ఇలా ఒక్కటేమిటి.. అన్నీ కల్తీనే. కల్తీ లేని వస్తువు ఏదీ మార్కెట్ లో దొరకడం లేదు. వాటిని తీసుకుని ఎక్కువ కాలం జీవించకపోవడం ఒక ఎత్తైతే.. చిన్న వయసులోనే రోగాల బారిన పడుతున్నారు. ఇరవై పదులు దాటిన వెంటనే మందులతో బతుకుతున్న వారు కూడా అనేక మంది ఉన్నారు. ఇక మన శరీరానికి సరైన ఎక్సర్‌సైజ్ కూడా ఉండటం లేదు. మొబైల్ ప్రపంచం.. నెట్టింట పనులు చేస్తుండటంతో నడక కూడా కష్టమవుతుంది. కొద్దిపాటి దూరానికే బండి తీసేవాళ్లు అనేక మందిని చూస్తుంటాం. నడక అనేది పూర్తిగా మర్చి పోవడంతో హృద్రోగాలు కూడా వయసుతో నిమిత్తం లేకుండా వస్తున్నాయి. చిన్న వయసులోనే హార్ట్ అటాక్ లు రావడం కూడా ఇందుకు కారణంగా వైద్యులు చెబుతున్నారు. ఏడో తరగతి చదువుతున్న వారికి కూడా గుండెపోటు రావడవేంటోనని తలలు పట్టుకుంటున్నారు వైద్యులు. ఇలా అన్ని రకాలుగా ఆయు:ప్రమాణం పెరిగిందని కొందరు అంటుంటున్నా.. తగ్గిందని మరికొందరు వాదిస్తున్నారు. ఎనభై ఏళ్లు బతికితే ముక్కున వేలేసుకునే రోజులు వచ్చాయి. అలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ మంది శతాధిక వృద్ధులు ఉండటం కొంత ఆశ్చర్యంగానూ.. మరికొంత ఆనందంగానూ కనిపిస్తుంది. నాటి తిండి తిని నేటికీ తట్టుకుని వారు ఉన్నారని సంతృప్తి పడేవారున్నప్పటికీ కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం ఏపీలో 1,174 మంది వందేళ్లు దాటిన వృద్ధులున్నారు. వీరికి ఇంటి నుంచి నేరుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల అధికారులు చెప్పారు. అయితే ఎన్నికల సంగతి అలా ఉంచితే ఏపీలో అంత మంది వందేళ్లు దాటిన వారు ఉండటం ఒకరకంగా సంతోషించదగ్గ విషయమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సో.. వారంతా నిండు నూరేళ్లూ జీవించారని ఆనందించాల్సిన అంశమే.

